అధికారులు సమిష్టిగా సమన్వయముతో

## పనిచేసి ట్రాఫిక్ సమస్యలను పరిష్కారించాలి

- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



2లో..

కరీంనగర్



సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

గురువారం 04 జనవరి 2024 11పేజీలు

# పని భారంతో ఒత్తిడికి లోనవుతున్న డ్రైవర్లు, కండక్టర్లు





– తగ్గిన కేఎంపిఎల్ – మెకానిక్ లపై తీవ్ర ఒత్తిడి....

– పెరిగిన రద్దీతో తిప్పలు పడుతున్న కండక్టర్లు, డ్రైవర్లు...

సూర్య, హుజురాబాద్

రోజురోజుకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య పెరగడం, విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రయాణికులతో తరచూ వాగ్వాదాలు జరుగుతుండడంతో ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 9వ తేదీ నుండి మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి శ్రీకారం చుట్టింది. దీంతో ఆర్టీసీ బస్సులో ప్రయాణించే మహిళల సంఖ్య క్రమక్రమంగా పెరిగింది. మొదట్లో కేవలం 50 శాతం మాత్రమే ప్రయాణికులు ప్రయాణం చేస్తుండగా క్రమంగా అది 60 శాతం, 70 శాతం, 85 శాతం, చివరికి 110 శాతానికి చేరుకుంది. గతంలో ఆర్టీసీ బస్సుల్లో ఓఆర్ (ఆక్యుపెన్సి రేషియో) పెరగడం కోసం ఆర్టీసీ ఉన్నతాది కారులు డ్రైవర్లకు, కండక్టర్లకు టార్గెట్ విధించేవారు. ఒక బస్సు డిపో నుండి బయటకు వెళ్తే మినిమం ఎంత కలెక్షన్ రావాలని టార్గెట్ ఇచ్చేవారు.

2లో..

పట్టు కోల్పోతున్నామనే

# భయంతోనే ఒవైసీ వ్యాఖ్యలు

- హిందూ దేవుళ్లంటే ఒవైసీకి చులకన
- రామమందిర ప్రతిష్ట కార్యక్రమాన్ని వివాదపదం చేసే కుట్రలో భాగమే
- ఒవైసీ వ్యాఖ్యలను ఎవరూ పట్టించుకోవద్దు
- 22న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

అయోధ్యలో ఈనెల 22న అంగరంగ వైభవంగా జరగబోయే రామ మందిర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వివాదం చేసి రాజకీయ లబ్ది పొందాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కుట్ర చేస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. అందులో భాగంగా 500 ఏళ్లపాటు ఖురాన్ చదివిన (మిగతా 2లో)



# దేశంలో అగ్రగామి సంస్థగా సింగరేణిని నిలుపుతాం

- రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరిన్ని కొత్త గనులు.. సంక్షేమం విస్తరణ

- తన నియామకంపై రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

సూర్య, సెంటినరీ కాలనీ



తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి సంస్థకు ఛైర్మన్ మరియు ఎండీగా తనను నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ బుధవారం సింగరేణి భవన్ లో అధికారిక బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశం మేరకు సింగరేణి సంస్థను అన్ని రంగాల్లోనూ దేశంలో అగ్రగామి సంస్థగా నిలపడానికి కృషి చేస్తామని, కొత్త గనులను ప్రారంభించుకోవడంతోపాటు థర్మల్, సోలార్ విద్యుత్ ను మరింత విస్తరింపజేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలన్నింటికీ గరిష్ట విద్యుత్ వినియోగం ఉన్న సమయంలో కూడా ఏ మాత్రం బొగ్గు కొరత లేకుండా సరఫరా చేయడానికి సంసిద్ధమై ఉన్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక దిశా నిర్దేశం మేరకు కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేయనున్నామని, అలాగే రక్షణ పట్ల మరింత శ్రద్ధ వహిస్తూ ఖర్చుకు వెనకాడకుండా చర్యలు తీసుకోనున్నామని బలరామ్ తెలిపారు. సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు సమీప గ్రామాల అభివృద్ధిని కూడా ప్రాధాన్యత గల అంశంగా పరిగణిస్తూ సామాజిక బాధ్యత కార్యక్రమాలను విస్తృతపరచనున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే గుర్తించి ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. సింగరేణి ఈ ఏడాదికి నిర్దేశించుకున్న 700 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించాలంటే (మిగతా 2లో)

# పని భారంతో ఒత్తిడికి లోనవుతున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు

**(మొదటి పేజి తరువాయి)**

అలా డబ్బులు వస్తేనే ఆ బస్సు ఖర్చు పెట్టే డబ్బుల్లో డీజిల్ ఖర్చు అయిన వస్తుందని చెప్పేవారు. దీంతో డ్రైవర్లు, కండక్టర్లు బస్టాండ్ లో బస్సులు ఆపుకొని ప్రయాణికు లను ఎక్కమని పిలిచేవారు. బస్సు వెళ్లాలని అంటే కూడా బస్సు నిండకుండా వెళ్తే ఎలా అని కండక్టర్లు జవాబు చెప్పేవారు. అలాంటి పరిస్థితి నుండి మహాలక్ష్మి పథకంతో మహిళల తాకిడి పెరగడంతో ఆర్టీసీ బస్సులు కిటకిటలా డుతున్నాయి. 50 శాతం ఉన్న బస్సుల ప్రయాణికుల సంఖ్య 110 శాతానికి పెరిగిపోయింది.

**పెరిగిన రద్దీతో తిప్పలు పడుతున్న కండక్టర్లు, డ్రైవర్లు...**

సహజంగా ఆర్టీసీ బస్సు కెపాసిటీ 49 మంది కానీ రద్దీ సీజన్లో 60 నుండి 70 మంది ప్రయాణించేవారు. దాంతో సీజన్ లో తప్ప మిగతా సమయాల్లో పెద్దగా ఇబ్బంది ఉండేది కాదు. ప్రస్తుత తరుణంలో ప్రయాణికుల ఓఆర్ పెరగడంతో అది 110 శాతానికి రావడంతో కండక్టర్ల పరిస్థితి దారుణంగా మారింది. వారికి టికెట్లు కొట్టడం అంత వరకు బస్సును ఆపడం చేస్తుండడంతో టికెట్లు కొనే ప్రయాణికులు డ్రైవర్లతో కండక్టర్లతో వాగ్వాదానికి దిగుతున్నారు. మేము డబ్బు పెట్టి టికెట్ కొంటే చాలా సమయం తీసుకుంటే ఎలా అని వారితో వాగ్వాదానికి దిగుతున్నారు. ఇదే సమయంలో మహిళలు జీరో టికెట్ తీసుకోవడానికి ఆధార్ కార్డు చూపకపోవడంతో కండక్టర్లు ఆధార్ చూపండి లేకపోతే టికెట్ తీసుకోండి అని చెబితే కొంతమంది మహిళలు కండక్టర్లతో తీవ్ర వాగ్వాదం చేస్తున్నారు. కొంత మంది అయితే తీవ్ర పదజాలంతో దూషిస్తున్నారు. డ్రైవర్లను సైతం పురుష ప్రయాణికులు దూషిస్తున్నారు. కేవలం ఓఆర్ పెరిగింది తప్ప ఆర్టీసీకి డబ్బులు రావడం లేదని, చిల్లర సమస్య బాగా పెరిగిపోయిందని కండక్టర్లు వాపోతున్నారు. ఒక బస్సులో కనీసం 10 శాతం కూడా టికెట్లు తీసుకునేవారు లేకపోవడంతో టికెట్ల కోసం డబ్బులు ఇచ్చిన వారికి చిల్లర ఇవ్వలేక ఇబ్బంది పడుతున్నారు.

**మెకానిక్ లపై తీవ్ర ఒత్తిడి....**

అధిక లోడుతో వాహనాలు వెళుతుండడం వల్ల ప్రతిరోజు బస్సుల రిపేర్లు చేయలేక డిపో మెకానిక్ లపై తీవ్ర ఒత్తిడి పడుతుంది. గతంలో బస్సులకు నెలకు ఒకటి రెండు కమాన్ కట్టలు మార్చేవారు. కానీ ప్రస్తుతం ప్రతిరోజు రెండు మూడు బస్సులకు కమాన్ కట్టలు మార్చాల్సిన పరిస్థితి వస్తుంది. ఇంతే కాకుండా గేర్లు రిపేర్ రావడం, అబ్ సర్వీసింగ్ పెరిగింది, కెపాసిటీకి మించిన ప్రయాణికులను బస్సులు తీసుకెళు తుండడంతో కేఎంపిఎల్ తగ్గిపోయింది. దీంతో డీజిల్ వాడకం సంఖ్య పెరిగిపోయింది. చాలా బస్సులు రిపేర్లు ఎక్కువ కావడంతో ఎక్కడ ఆగిపోతాయో తెలియని పరిస్థితి నెలకొని ఉందని మెకానిక్ లు ఆవేదన చెందుతున్నారు. మొత్తానికి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికుల సంఖ్య పెరగడంతో ఆర్టీసీ సిబ్బందిపై తీవ్ర ఒత్తిడి పడుతుందనడంలో సందేహం లేదు.

# పట్టు కోల్పోతున్నామనే భయంతోనే ఒవైసీ వ్యాఖ్యలు

**(మొదటి పేజి తరువాయి)**

ప్రదేశం మనకు కాకుండా పోతుంటే మీ గుండెల్లో బాధ లేదా? అంటూ ముస్లిం యువతను రెచ్చగొట్టేందుకు యత్నిస్తున్నారని చెప్పారు. శ్రీరామ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన రాముడి అక్షింతలను బుదవారం కరీంనగర్ లోని చైతన్యపురిలో ఇంటింటికీ పంపిణీ చేసే కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురి ఇండ్లకు వెళ్లి స్వయంగా శ్రీరాముడి అక్షింతలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఈనెల 22న అయోధ్యలో జరిగే దివ్యమైన, భవ్యమైన రామమందిర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని వీక్షించడంతోపాటు ఆరోజు సాయంత్రం ప్రతి హిందువు తమ తమ ఇండ్లల్లో దీపాలు వెలిగించాలని కోరారు. దేశవ్యాప్తంగా ముస్లిం మత పెద్దలు సైతం రామ మందిర నిర్మాణంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకించిన దాఖలాల్లేవు. రాజకీయాలకు అతీతంగా రామ మందిర నిర్మాణం కోసం దేశంలోని ప్రతి ఒక్క హిందువు తమ వంతు సాయం చేసి అద్భుతమైన రామ మందిరాన్ని నిర్మించుకున్నారు. ఈనెల 22న జరగబోయే శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కోసం ఆశతో ఎదురు చూస్తున్నారు. దీనిని జీర్ణించుకోలేని ఒవైసీ ఈ కార్యక్రమాన్ని వివాదాస్పదం చేసి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని పేర్కొన్నారు. ముస్లిం సమాజంపై ఎంఐఎం క్రమక్రమంగా పట్టు కోల్పోతోంది. సుప్రీం కోర్టు తీర్పును కొందరు ముస్లిం మత పెద్దలు మద్దతిస్తున్నారు. ఇది జీర్ణించుకోలేని ఒవైసీ ఎంఐఎం పార్టీ స్వలాభం కోసం యువతను రెచ్చగొడుతున్నారుని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణ కార్యక్రమం బీజేపీకి సంబంధించినది కాదనే విషయాన్ని ఒవైసీ గుర్తుంచుకోవాలన్నారు. దేశ అత్యున్నత న్యాయ స్థానం తీర్పును వ్యతిరేకించేలా ఒవైసీ వ్యాఖ్యానించడం సిగ్గు చేటు. ఎంఐఎం నేతలకు కోర్టులు, చట్టాలు, దేశం, దేశభక్తులు, హిందూ సమాజం, హిందూ దేవుళ్లంటే గౌరవం లేదు. చులకన భావంతో చూసే దుర్మార్గమైన పార్టీ. ఎంఐఎం వంటి పార్టీలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నా. ఒవైసీ వ్యాఖ్యలను ఎవరూ పట్టించుకోవద్దు"అని కోరారు. బీజేపీ ప్రభుత్వం మసీదులను లాక్కోవచ్చంటూ ఒవైసీ వ్యాఖ్యానించడాన్ని బండి సంజయ్ ఖండించారు. 'బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్ని మసీదులను లాక్కుందో, కూల్చిందో ఒవైసీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి

## - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య రుద్రంగి**

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన ముఖ్య అతిథిగా హాజరై ఆరు గ్యారంటీలకు సంబంధించిన ప్రజా పాలన దరఖాస్తులను గ్రామస్తుల నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సొంత ఊరు లో మొదటిసారిగా అధికారిక కార్యక్రమంలో పాల్గొనడం మీరు చూపిన ఆధార అభిమానాలు ఎప్పటికీ మరిచిపోనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం వచ్చిన ఆరు రోజుల్లోనే తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా రెండు గ్యారెంటీలను ఆర్టీసీ ఉచిత ప్రాయణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అవకతవకలు లేకుండా 100 రోజుల్లో



ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. ఆరు గ్యారెంటీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, నాయకులు సూచనల మేరకు మండలాన్ని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రతి ఒక్కరు



సహకరించా లని అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు ఎన్నికల తర్వాత సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 3070 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ఎంపీడీఓ శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, సర్పంచ్ తర్రె ప్రభలత-మనోహర్, ఎంపీటీసీ మంచె లావణ్య, తాసీల్దార్ శ్రీలత, ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ సుధకార్, ఉపసర్పంచ్ బైరి గంగ మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి రాందాస్, గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికారులు, నాయకులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

# అధికారులు సమిష్టిగా సమన్వయముతో పనిచేసి ట్రాఫిక్ సమస్యలను పరిష్కారించాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పలు శాఖల అధికారులు సమిష్టిగా సమన్వయముతో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికై పనిచేయాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి అన్నారు. కరీంనగర్ కమీషనరేట్ లో ట్రాఫిక్ క్రమబద్దీకరణకు, ట్రాఫిక్ సమస్యలను నివారించుటకు బుధవారం నాడు కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి వివిధ శాఖలకు చెందిన అధికారుల సమన్వయంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ శాఖల వారీగా చేయాల్సిన పనుల గురించి పలు సూచనలు చేసారు. దానిలో భాగంగా బస్టాండ్ ఇన్ గేట్ వద్ద గల కార్గో కేంద్రం ఉన్నందున అక్కడ వుండే రద్దీ వలన బస్సులు లోనికి ప్రవేశించడం ఇబ్బందిగా మారి రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నందున కార్గో స్థాన కేంద్రాన్ని మార్చాలని, స్థానిక పట్టణములో ఆర్ టీ సీ స్టాఫ్ ల వలన ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగే కేంద్రాలను గుర్తించి వాటిని వేరేచోటుకి తరలించాలని ఆర్ టీ సీ అధికారులను కోరారు. మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడుతూ ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించాలని, పార్కింగ్ స్థలాల గుర్తింపు, ఆటో స్టాండుల గుర్తించుట , కూరగాయల మరియు పండ్ల మార్కెట్ తరలింపు , జీబ్రా క్రాస్ లైన్స్, సిగ్నల్స్ వద్ద స్టాప్ లైన్స్ ల ఏర్పాటు, సైన్ బోర్డుల ఏర్పాటు, యూ టర్న్ వద్ద బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు, ఫ్రీ లెఫ్ట్ ల వద్ద సిమెంట్ బ్లాక్ ల ఏర్పాటు , కొత్త యూ టర్న్ ల ఏర్పాటు, సీసీ కెమెరాల ఏర్పాటు, మరమత్తులు, అవసరమైన చోట రోడ్లపై లైటింగ్ ఏర్పాట్లు మొదలగు అంశాలపై దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడుతూ పట్టణంలోని పలు ప్రాంతాల్లో చెడిపోయిన రోడ్ల కారణంగా ట్రాఫిక్ కి అంతరాయం కలుగుతున్నందున వాటిని గుర్తించి మరమ్మత్తులు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ ఈఈ మహేందర్, అడిషనల్ డిసిపి లు రాజు పరిపాలన, లక్ష్మీనారాయణ శాంతిభద్రతలు, ఆర్ అండ్ బి ఈఈ సాంబశివరావు, ఆర్టీసీ కార్గో ఏ ఎం సదాశివ్, ట్రాఫిక్ మేనేజర్ రజనీకాంత్, మ్యాట్రిక్స్ (సిగ్నల్ వ్యవస్థ) ప్రతినిధి నాగేశ్వరరావు, ట్రాఫిక్ ఏసిపి సర్వర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రమేష్ కరీముల్లా ఖాన్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలో అగ్రగామి సంస్థగా సింగరేణిని నిలుపుతాం

**(మొదటి పేజి తరువాయి)**

ఉత్పాదకతను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యానికి సహకరించాలని కోరారు.

**సిఅండ్ఎండి బలరాం కి అభినందనల వెల్లువ...**

బుధవారం సింగరేణి భవన్ లో ఛైర్మన్ మరియు ఎండీగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.బలరామ్ కు అభినందలు వెల్లువెత్తాయి. సింగరేణి మాజీ డైరెక్టర్(ఫైనాన్స్, పర్సనల్ ) పవిత్రన్ కుమార్(ఐఆర్ఎస్) , ఉత్తరప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి శ్రీనివాస్, సెంట్రల్ కోల్ ఫీల్డ్స్ ఛైర్మన్ మరియు కోలిండియా డైరెక్టర్ టెక్నికల్ బి.వీరారెడ్డి, సింగరేణి డైరెక్టర్లు ఎన్.వి.కె.శ్రీనివాస్(ఆపరేషన్స్), జి.వెంకటేశ్వరరెడ్డి(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఈడీ(కోల్ మూమెంట్) జె.అల్విన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేశ్, జీఎం సేఫ్టీ గురవయ్య, సింగరేణి అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్.వి.రాజశేఖరరావు, సింగరేణి అధికారులు, ఉద్యోగులు అభినందలు తెలియజేశారు.

# ఆత్మహత్య చేసుకున్న యువకుడు మృతి

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన కోమటి శివ సాయి( 23) కడుపునొప్పితో బాధపడుతూ ఆత్మహత్య చేసుకోగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడు గత కొద్ది రోజుల నుండి కడుపునొప్పితో బాధపడుతూ ఆర్ఎంపి వద్ద చూపించి మందులు వాడిన తగ్గకపోవడంతో జీవితం పై విరక్తి చెంది తేదీ 01-01-2024 రోజున ఎల్ఎండి డ్యాం కట్టమీద ఏదో తెలియని పురుగులమందు తాగినాడు. శివ సాయి అతని బావ అయిన అడిచర్ల నరేష్ కు ఫోన్ చేసి చెప్పగా వెంటనే 108 లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కొరకు వరంగల్ ఎం.జీ.ఎం రాయగా చికిత్స పొందుతూ బుదవారం చనిపోయాడని వైద్యులు తెలిపినారు. మృతుడి తండ్రి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా తిమ్మాపూర్ ఎస్ఐ బెల్లం చేరాలు తెలిపినారు.

# ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలి

## - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు దారులకు కావలసిన ప్రాథమిక సదుపాయాలు కల్పించాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం ఆమె హుజురాబాద్ పట్టణంలోని 14, 24వ వార్డుల్లో, హుజురాబాద్ మండలం వెంకట్రావ్ పల్లి, సిర్సపల్లి ప్రజా పాలన కార్యక్రమం తీరు తెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలన కేంద్రాలకు వచ్చే దరఖాస్తు దారులకు ఇబ్బందులు తలెత్తకుండా టెంట్, మంచినీరు, కుర్చీల వంటి కనీస ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కేంద్రాలకు వచ్చే వయోవృద్ధులు, వికలాంగులు, మహిళల కొరకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని, రేషన్ కార్డు కొరకు తెల్లకాగితం పై ఇచ్చే దరఖాస్తులతో పాటు కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న రశీదులను కూడా తీసుకోవాలని, ఇప్పటికే సమర్పించిన దరఖాస్తు దారుల నుండి రేషన్ కార్డుల రశీదులను తీసుకుని దరఖాస్తులకు జతపరచాలని తెలిపారు. కేంద్రాలను నిర్వహించే గ్రామాలు, వార్డుల వారీగా దరఖాస్తుల పంపిణీ పూర్తి కావాలని, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఈ నెల 6వ తేది వరకు కొనసాగాలని, వచ్చే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని ఆదేశించారు. దరఖాస్తు నమోదులో అవసరమైన వారికి సహాయాన్ని అందించాలని తెలిపారు. కిరాయి ఇంట్లో ఉండేవారి పేరున కరెంట్ మీటర్ ఉండదు కాబట్టి దరఖాస్తుపై కిరాయి ఇంటి దారుగా నమోదు చేయాలని సూచించారు. కేంద్రాలకు వచ్చిన దరఖాస్తుదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేంద్రం వద్ద దరఖాస్తును రాయలేని వారి కొరకు సహాయకులను ఏర్పాటు చేయాలని, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి వాతావరణంలో వస్తున్న మార్పులతో వచ్చే సీజనల్, ఇతర వ్యాధుల కొరకు మందులను అందుబాటులో ఉంచుకోని అవసరమైన వారికి అందించాలని ఆదేశించారు. ఏ రోజుకారోజు వచ్చిన దరఖాస్తులను ఎక్సల్ ఫార్మాట్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీఓ రాజు, తహశీల్దార్ విజయకుమార్ మున్సిపల్ కమిషనర్ సమయ్య, ప్రత్యేకాధికారి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగాపూర్ లో అయోధ్య రామ మందిర అక్షింతల ఊరేగింపు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని నర్సింగాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి అయోధ్య శ్రీరాముని కోసం తలంబ్రాల సేకరణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా హిందూ భక్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు మాట్లాడుతూ అఖండ భారత అవని ఎన్నో ఏళ్లుగా హిందువులంతా మహా యజ్ఞంగా భావించే అయోధ్యలో శ్రీరామ మందిరం నిర్మాణం చేపట్టిన నాటి నుండి కండ్లు కాసేలాగా ఎదురుచూస్తున్న భారతదేశ హిందూ పౌరులకు అఖండ జగతిలో జనవరి 22న శ్రీరాముడు ప్రాణ ప్రతిష్ట కాబోతున్నాడని సంతోషిస్తూ, అయోధ్య శ్రీరాముని కొరకు అక్షింతలు వితరణలు గ్రామ గ్రామాన ప్రజలు సంతోషంగా తయారు చేస్తూ గ్రామ వీరాంజనేయ స్వామి సన్నిధానం నుంచి గ్రామానికి అయోధ్య రామునికి తలంబ్రాలు పంపడం గ్రామ ప్రజల అదృష్టమని, అయోధ్య రాముని అండదండలతో భారతదేశం సుభిక్షంగా, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ళు వర్ధిల్లుతారని తెలిపారు. గ్రామ ప్రజలందరూ శ్రీరాముని ప్రాణ ప్రతిష్టకు ముందు జనవరి 20 నుండి జనవరి 24వ తేదీ వరకు ప్రతి ఒక్కరి గృహంలో ఐదు రోజులు 5 దీపాలు వెలిగించాలని, శ్రీరామ మందిరంతో దేశం సుభిక్షంగా వర్ధిల్లుతుందని, శ్రీరామ జపం చేస్తూ, నిత్యం శ్రీరాముని స్మరించుకోవాలని, జై శ్రీరామ్ అంటూ... భక్తులు ఆలయం నుండి గ్రామం వరకు దేవత మూర్తి పాటలతో భక్తులంతా గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి, దేవేందర్ రెడ్డి, డాక్టర్ సమ్మయ్య, తోడేటి శ్రీనివాస్, నరసింహారెడ్డి, చింతల వీరారెడ్డి, రవి యాదవ్, ఆర్ఎస్ రవీందర్, శ్యాంజి, గ్రామ మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజ స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే

**సూర్య,చొప్పదండి**

సమాజానికి సావిత్రిబాయి పూలే స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తుందని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సంభోజీ శేఖర్ అన్నారు. ఈ మేరకు సావిత్రిబాయి జయంతి సందర్భంగా పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో గురుకుల ఉపాధ్యాయులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. మహారాష్ట్రలో 1831 జనవరి 3న జన్మించిన సావిత్రిబాయి పూలే చిన్ననాటి నుండి సమాజంపై అవగాహన పెంచుకొని మహిళ విద్యాభివృద్ధికి కృషి చేసిందని అన్నారు. నేటి తరం విద్యార్థులు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి శంకర్, ఉపాధ్యక్షులు విజయ సభ్యులు సత్తయ్య తదితరులు గురుకుల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపల్ స్వాతి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ప్రణాళిక ఏర్పాటు చేసుకొని జీవిత ఆశయాన్ని నెరవేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల బోధన బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**సూర్య, తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో ప్రజా పాలన సందర్భంగా స్వీకరిస్తున్న దరఖాస్తుల కౌంటర్లను లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల టీం అధికారులు కౌంటర్లలో కూర్చుని ప్రజలకు సంక్షేమ కార్యక్రమం పైన అవగాహన కల్పించి ఎటువంటి తప్పులు దొరలకుండా కుటుంబాలకు ఒక దరఖాస్తు చొప్పున వారికి అర్హత ఉన్న పథకాన్ని రాసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు .అన్ని కౌంటర్లలో దరఖాస్తులు స్వీకరించాలని ఎక్కడ కూడా ఎటువంటి పొరపాట్లకు తావివ్వొద్దని ఆదేశాలు జారీ చేశారు. త్వరలో ప్రత్యేక సాఫ్ట్వేర్ వస్తుందని అందులో నమోదు చేయడం జరుగుతుందని అందరూ కూడా ప్రజలకు జవాబుదారీగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శోభ , ఉప సర్పంచ్ , ఎంపీటీసీ పద్మ , వార్డు సభ్యులు మండల ప్రత్యేక అధికారి జయశంకర్, తాసిల్దార్ కనకయ్య, ఎంపీ ఓ కిరణ్ కుమార్, ఏఈపిఆర్ సిఆర్పి, ఏపీఎం, వైద్య సిబ్బంది ,పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐ వంశీకృష్ణకు సన్మానం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల ఎస్ఐ గా వంశీకృష్ణ బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధ్యతలను స్వీకరించగా మండల టిఆర్ఎస్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, ఎక్కటి రఘుపాల్ రెడ్డి, అడిగోప్పుల సత్యనారాయణ, దాసరపు ప్రభాకర్, సంపత్ రెడ్డి, సమ్మయ్య లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.

# ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, వీణవంక**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొండపాక గ్రామ సర్పంచ్ ఆవాల అరుంధతి గిరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దరఖాస్తులకు చివరి తేదీ ఈ నెల 6 న ముగుస్తుందని కావున ప్రజలు త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే దరఖాస్తు అందజేసేటప్పుడు అధికారులకు దగ్గర నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామగుండం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ నాయకుడికి పలువురి పరామర్శ

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి ఇన్ఫెక్షన్ కావడంతో ఆపరేషన్ చేసుకున్న టిఆర్ఎస్ నాయకుడు గంట మధుకర్ ను బుధవారం పలువురు నాయకులు సందర్శించి పరామర్శించారు. అహల్య నగర్ కు చెందిన టిఆర్ఎస్ పార్టీ వార్డు శాఖ అధ్యక్షుడు గంట మధుకర్ కు గత కొంత కాలం క్రితం కాలుకి ఇనుప మొల గుచ్చుకోవడంతో గాయం కాగా అది ఇన్ఫెక్షన్ గా మారడంతో కాలి రెండు వేళ్ళు తొలగించారు. దీనికి తోడు మూత్రపిండాలు చెడిపోయి వాపు రావడంతో తీవ్ర అవస్థలు పడుతుండగా కుటుంబ సభ్యులు అప్పు సప్పు చేసి జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కిడ్నీ సంబంధిత ఆపరేషన్ చేయించారు. దీంతో ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారడంతో కుటుంబం ఇబ్బందులు పడుతుంది. కుటుంబ పెద్ద మంచం పట్టడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. కుటుంబం గడవలేని పరిస్థితిలో ఉన్న తమను పార్టీ నాయకులు కానీ ఇతర వ్యక్తులు కానీ ఆర్థికంగా సహాయం చేసి ఆదుకోవాలని మధుకర్ కోరుతున్నారు. తనను ఆదుకోవడానికి 9063701708 నెంబర్ కు గూగుల్ పే, ఫోన్ పే ద్వారా సహాయం చేయాలని వేడుకుంటున్నారు.

**పలువురి పరామర్శ....**

అనారోగ్యంతో మంచం పట్టిన మధుకర్ ను టిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, గందే శ్రీనివాస్, పోతరవేణి అనిల్, సామాజికవేత్త, హెచ్.సి.ఎల్ కంపెనీ సీనియర్ డైరెక్టర్ సబ్బనీ వెంకట్, మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్ లు ఫోన్ లో పరామర్శించి ఆయన పరిస్థితి అడిగి తెలుసుకుని పార్టీ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయానికి 51,116 విరాళం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలో నిర్మించిన శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అభివృద్ధికి చొప్పదండి కి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ చల్ల మల్లేశం లత దంపతులు 51,116 రూపాయలు విరాళం అందచేశారు. ఆలయ అభివృద్ధి కోసం అడగగానే స్పందించి విరాళం అందజేసిన%శీ%దుకు తన మిత్రుడు చొప్పదండి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ చల్ల మల్లేశంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, ఉప్పుల గణేష్, గోవులకొండ ఆంజనేయులు, పిట్టల మల్లేశం,,అయ్యప్ప స్వాములు, చైర్మన్ బొడిగె వెంకటేష్ గౌడ్,చేపూరి సత్యనారాయణ గౌడ్,శేషు,గుర్రం సమర్,రామ్ లక్ష్మణ్, పిట్టల సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య, వీణవంక**



మాత సావిత్రి భాయి పూలే 193 వ జయంతి వేడుకలు వీణవంక మండలం ఘన్ముకుల గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు తిరుపతి పూలవేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ ఎస్సి, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మీసాల మల్లిక్ మాట్లాడుతూ భారతదేశం మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని, అట్టడుగు వర్గాల ఆడపిల్లలకు చదువులు చెప్పి వారి జీవితాల్లో వెలుగులు నిప్పిన మహా మనిషి అని కొనియాడారు. ఆడపిల్లల కోసం ప్రత్యేక పాఠశాల నేల కొల్పి ఉచిత విద్యను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, ఏకంబ్రశ్వరి, పాపిరెడ్డి, బలభీర్సింగ్, రాజ్ కుమార్, శశిధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# తనుగులలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం అర్హులైన లబ్ధిదారుల నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు దరఖాస్తులకు గడువు ప్రకటించిన విషయం తెలిసిందే. 6 గ్యారంటీలకు లబ్ధిదారుల నుండి అనూహ్య స్పందన లభిస్తుంది.

# సఖి కేంద్రాన్ని సందర్శించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు

**సూర్య జగిత్యాల**

బాధిత మహిళల సంక్షేమం కోసం సఖి, పిల్లల సంక్షేమం కోసం చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలు మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వ్యవహరించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు షిల్ ఆశిష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రాన్ని బుధవారం జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా. ఆడెపు భాస్కర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సఖి వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలను బాధిత మహిళల కోసం చేపడుతున్న కార్యక్రమాలు, గ్రామ గ్రామాన చేస్తున్న అవగాహన కార్యక్రమాలపై



వారితో పాటుగా సఖి కేంద్రం నిర్వాహకులు మనీల ను, అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. సఖి కేంద్రం ద్వారా బాధిత మహిళల పరిస్థితులు, వారిని కౌన్సిలింగ్ చేస్తూ కుటుంబపరంగా వారిని ఒక్కటిగా చేర్చి, మంచి దిశ వైపు మళ్ళిస్తున్న సఖి కేంద్రం ద్వారా అందించే సేవలు ఎంతగానో తనను ఆకట్టుకున్నాయని తన సందర్శనలో వెల్లడించారు. అలాగే, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి, హరీష్ ను బాలల సంరక్షణ కోసం జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలు, వారి రక్షణ తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు షిల్ ఆశిష్ మాట్లాడుతూ జిల్లాలో బాధిత మహిళలు, బాలల సంరక్షణలో సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో సంక్షేమశాఖ అధికారి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు., కాగా ప్రస్తుత పరిస్థితులలో సఖి కేంద్రం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లాలన్నారు. ఆయా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు డిజిటలైజేషన్ చేయాలని సూచించారు.



## మెట్ పల్లి లో సావిత్రి జ్యోతిరావు పూలే జయంతి

**సూర్య, మెట్ పల్లి**

బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు నల్ల వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో భారతీయ సంఘ సంస్కృతిక మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు విద్యావ్యక్త రచయిత్రి బలహీన వర్గానికి చెందిన వారిని విద్యావంతులుగా కృషిచేసిన జ్యోతిరావు పూలే భార్య శ్రీమతి సావిత్రి జ్యోతిరావు పూలే గారి జయంతి బుధవారం సందర్భంగా వారి ఫోటోలకు పూలమాలేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని విద్యావంతులుగా కృషిచేసి వారిని చైతన్యవంతులుగా చేశారని అన్నారు. రచయిత్రి గా విద్యావంతులు గా ఉండి ప్రజాసేవయే కర్తవ్యం గా అందరినీ విద్యావంతులు చేయాలని తపనతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు, ఇబ్రహీంపట్నం అధ్యక్షులు ఆవుల శ్రీకాంత్, మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు మాచర్ల సదానందం ,కోరుట్ల పట్టణ అధ్యక్షులు బాలి అజయ్, బీసీ నాయకులు బొమ్మల శంకర్, కృష్ణమూర్తి ,భూమేశ్వర్, సురేష్ ,ఆనందు, వరదరాజు, బాషా నరసింహారావు బిసి సంక్షేమ నాయకులు పాల్గొన్నారు .

## సైబర్ నేరాలు, భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

### - సైబర్ సెల్ డీఎస్పీ డివి రంగారెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలు, సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగరూకత దివస్ అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీ డివి రంగారెడ్డి తెలిపారు. జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి , సైబర్ నేరాలను నివారించడమే జిల్లా పోలీసుల లక్ష్యం అని అందులో బాగంగా విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ పోలీస్ ఆద్వర్యంలో సైబర్ జాగక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన, నివారణకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత కాలంలో వాట్సఅప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారనీ వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుందనీ ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.





## నూతన అధ్యక్షునికి సన్మానం

**సూర్య,కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన బింగి వెంకటేష్ ని కోరుట్ల బీజేవైఎం తరుపున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 22వార్డ్ కౌన్సిలర్ బీజేపీ ఫ్లోర్ లీడర్ మడవేని నరేష్,కంటం ఉదయ్,చెట్లపెల్లి సాగర్,గోనెల రాజశేఖర్,కముట%శీ% శ్రీనివాస్,గుండేటి శివ,దమ్మా సంతోష్,రాగంశెట్టి సాయి,మిట్టపెల్లి వెంకటసాయి,తైదల ప్రశాంత్,అన్నాడి ప్రశాంత్,పంబల అజయ్,సొరుపక శేఖర్,కొండ నవీన్,వాసాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి రాములోరి అక్షింతలు

**సూర్య,కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని 31వ వార్డులో భాజపా కౌన్సిలర్ పెండెం గణేష్ ఆధ్వర్యంలో అయోధ్యలో నిర్మాణమౌతున్నా రామమందిర అక్షింతలు ప్రతి ఇంటింటికి వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు కొత్త శోభారాణి,దగ్గుల పరమేశ్వరి,కొక్కుల సుమ,కొక్కుల త్రివేణి,మిట్టపెల్లి సరస్వతి, పిల్లమారి పద్మ, గొనె అనురాధ, ఎలిగేటి స్రవంతి, ఊరడి మమతా, పెండెం స్వాతి,మచ్చ సుజాత లు పాల్గొన్నారు.



## ప్రజా పాలనను సద్వినియోగ పరుచుకోవాలి

**సూర్య, మెట్ పల్లి**

మెట్ పల్లి మండలం కొండ్రికర్ల గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మరియు సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరం లు పాల్గొని ప్రజా పాలనను అర్హులందరూ సద్వినియోగ పరుచుకోవాలి అని అన్నారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ లో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఆరు గ్యారెంటీల అమలు కోసం ఈ గ్రామసభలు నిర్వహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా అర్హులందరు కూడా తమ దరఖాస్తులను సమర్పించాలని కోరారు. అధికారులు కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అలాగె అధికారులు గతంలో లా కాకుండా, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిందని, ఈ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమము కొసం పనిచేస్తుందని దృష్టిలో పెట్టుకొని పారదర్శకంగా పనిచేయాలని కోరారు. అనంతరం కొమిరెడ్డి కరం మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ పుల్ల కిష్టాగౌడ్, రమేష్ రెడ్డి, మహిళలు, అధికారులు పాల్గొన్నారు.




### హెర్బల్ బ్యూటీ పార్లర్ ప్రారంభించిన

## చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్

**సూర్య,కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలో పట్టణ ప్రథమ పౌరురాలు మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య, రిషిత హెర్బల్ బ్యూటీ పార్లర్ ప్రారంభించారు. అనంతరం చైర్ పర్సన్ కు శాలువాతో సన్మానం చేసిన బాణాల రిషిత,బాణాల శ్రీధర్ దంపతులు మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరుకునే మొట్టమొదటి వ్యక్తిని నేను మహిళలకు నిరంతరం అండగా ఉంటూ తోచిన సహాయం చేస్తూ మహిళలను అన్ని రంగాల్లో బలోపేతం చేయడమే నా లక్ష్యం ఎంత చిన్న వారైనా మా ఈ కార్యక్రమం ఉంది అంటే ముందుగానే నేను అక్కడ ఉండి నాకు తోచిన సలహాలు సూచనలు చేస్తూ పట్టణంలోని అన్ని రంగాల్లో మహిళలు ముందు వరుసలో ఉండాలని కోరుకునే మొట్టమొదటి వ్యక్తిని నేను అని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## టీబీసీ జేఏసి ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల**

సామాజిక సంఘ సేవకురాలు ,భారత దేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే 193 వ జయంతి వేడుకలు టీ బీసీ జేఏసి జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని నేతాజీ వృత్తి విద్యా కళాశాల సమావేశ మందిరంలో టీబీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి సంఘ ప్రతినిధులు నివాళులర్పించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పీడిత ప్రజకు,మహిళలకు విద్య నేర్పడం కోసం అహర్నిశలు పాటుపడిన మహోన్నతురాలు సావిత్రి భాయి పూలే అని కొనియాడారు. అనంతరం పది మంది నిరుపేదలకు దుప్పట్లు,స్వెట్టర్లు హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీ బీసీ జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి విజయ్, ఉపాధ్యక్షుడు,నేతాజీ కాలేజీ కరెస్పాండెంట్ సింగం భాస్కర్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్,కార్యదర్శి శివప్రసాద్,,ప్రిన్సిపాల్ బి.గంగాధర్,టీ బీసీ మహిళా జేఏసి జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు ధోనూరి భూమాచారి,అధ్యాపకులు శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ నామినీలుగా ఉద్యోగినుల పిల్లలు

**సూర్య జగిత్యాల**

భర్త నుంచి వేరుగా ఉండే మహిళా ఉద్యోగులకు కేంద్రప్రభుత్వం కొత్త వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అస్సోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్తర్వుల మేరకు కుటుంబ పింఛన్ కోసం నామినీలుగా ఇకపై తన పిల్లలను పేర్కొనవచ్చని తెలిపిందని వివరించారు. కేంద్ర సివిల్ సర్వీసెస్ (పింఛన్)నిబంధనలు - 2021 లోని 50వ క్లాజు ప్రకారం ప్రభుత్వ ఉద్యోగి లేదా రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి లేదా పింఛన్ దారు మరణించినప్పుడు ఆ వ్యక్తి జీవిత భాగస్వామికి కుటుంబ పింఛన్ కు అనర్హులైనప్పుడు లేదా చనిపోయినప్పుడు కుటుంబ పింఛన్ ఇతర సభ్యులకు అందుతుందని వివరించింది. అయితే తాజాగా ఈ నిబంధనలు మారుస్తూ మహిళా ఉద్యోగులు కుటుంబ పింఛన్ కు నామినీలుగా భర్త కంటే ముందుగా సంతానాన్ని పేర్కొనేందుకు వీలు కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు కేంద్ర పింఛను,పింఛన్ దారుల సంక్షేమ విభాగం పేర్కొంది. తాజా సవరణ మేరకు మహిళా ప్రభుత్వ ఉద్యోగి విడాకుల పిటిషన్ ,గృహ హింస కేసు,మహిళా రక్షణ చట్టం కింద కేసులను దాఖలు చేసిన అన్ని సందర్భాల్లో ఆమె భర్త కంటే ముందు అర్హత ఉన్న బిడ్డకు కుటుంబ పెన్షన్ ను పంపిణీ చేయడానికి అనుమతినిస్తుందని తాజా నిబంధనలు,సవరణ వివరాలను హరి ఆశోక్ కుమార్ తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

## - అనవసరపు మెసేజ్లకు స్పందించవద్దు - మంథని ఎస్సై కిరణ్ కుమార్

**సూర్య మంథని**

సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని మంథని ఎస్సై కిరణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రామగుండం పోలీస్ కమిషనర్ రేమా రాజేశ్వరి ఆదేశానుసారం, మంథని సీఐ సతీష్ సూచనల మేరకు సైబర్ జాగృతి దివస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల (బాలురు) యందు ఎస్ఐ కిరణ్ కుమార్ విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల ఎలా జాగ్రత్తగా ఉండాలో అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనవసరపు సందేశాలకు స్పందించొద్దని, ఆన్లైన్ గేమ్ లు, లోన్ ఆప్ ల పట్ల అప్రమత్తంగా ఉంటూ, తల్లిదండ్రులకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఉచితాలు అంటూ వచ్చే మెసేజ్లకు స్పందించి డబ్బు పోగొట్టుకున్న వారు చాలామంది బాధితులు ఉన్నారని, ఎట్టి పరిస్థితుల్లో ఉచితాలు అని వచ్చే లింకులు ఓపెన్ చేయకూడదని



ఆయన వివరించారు. ఎక్కువ డబ్బు ఆశ చూపించి మోసం చేసే అనేక ఆన్లైన్ కంపెనీలు ఉన్నాయని వాటి పట్ల అవగాహనతో ఉండాలని ఆయన తెలిపారు. సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న పరిస్థితుల్లో జాగ్రత్తగా ఉంటూ తెలియని వారికి తెలియ చెప్పాలని, స్మార్ట్ ఫోన్ ఉపయోగించేటప్పుడు కూడా జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు. ఫోటోలు మార్ఫింగ్ చేసే అవకాశం ఉన్నందున అమ్మాయిలు చాలా జాగ్రత్తగా సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. తప్పు ఎవరు చేసిన తప్పించుకోలేరని, బ్లాక్ మెయిల్ చేసిన, ఫోటోలు మార్ఫింగ్ చేసిన దొరుకుతారని ఆయన పేర్కొన్నారు. ఏదైనా వస్తువు కొన్నప్పుడు స్కాన్ చేసేటప్పుడు ఒకటికి రెండుసార్లు పరిశీలించుకుని స్కాన్ చేసి డబ్బులు చెల్లించాలని, అనవసరం అయినచోట స్కాన్ చేస్తే అకౌంట్ల డబ్బులు మాయమైన సందర్భాలు ఉన్నాయని ఆయన వివరించారు. ఈజీ మనీ కి ఆశపడి, సంపాదించుకున్న వాటిని పోగొట్టుకోకూడదని ఆయన తెలిపారు. సంఘటన జరిగిన వెంటనే స్పందించి ఫిర్యాదు చేస్తే పోగొట్టుకున్న డబ్బులు తిరిగి పొందే అవకాశం ఉందని ఆయన తెలిపారు. సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ 1930, సైబర్ క్రైమ్ వాట్సాప్ నెంబర్ 8712672222 కు ఫిర్యాదు చేయవచ్చని ఆయన వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మహేష్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఎస్ఐ రాణి వర్మ, హెడ్ కానిస్టేబుల్ రాజేశం, సిబ్బంది సంతోష్ కుమార్, మహేందర్, మహేష్, కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## మూడు గ్రామాలలో ప్రజాపాలన...2464 దరఖాస్తులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కల్వచర్ల, లొంక కేసారం, లద్నాపూర్ గ్రామాలలో బుధవారం ప్రభుత్వ ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. కల్వచేర్లలో 1634, లొంక కేసారంలో 178, లద్నాపూర్లో 652 దరఖాస్తులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ హనుమా నాయక్, జిల్లా మైనింగ్ ఏడి, మండల స్పెషల్ ఆఫీసర్ రావూరి సాయినాథ్, స్పెషల్ ఆఫీసర్, భగీరథ ఈ.ఈ పూర్ణ చందర్, డీ.ఎల్.పీ.ఓ తేజవత్ రాంబాబు, ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య, తహసీల్దార్ బోర్కరి. రామచందర్ రావు, ఎంపీడీఓ ఇనుముల రమేష్, ఎంపీఓ కాటం భాస్కర్, డిప్యూటీ తహశీల్దార్ అన్నపురెడ్డి రాకేష్, ఏఈ (ఎన్.పి.డి.సి.ఎల్) కోర%శీ%డ్ల. మహేందర్ రెడ్డి, ఏఈ (పీఆర్) రవి కుమార్, ఏ.పీ.ఎం గొట్టే స్వరూప రాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్ రజిత, ఏఈఓ గుడికందుల.అరవింద్, సర్పంచులు గంట వెంకటరమణ రెడ్డి, ఎండి.మంజూరు, బడికిల విజయ శ్రీనివాస్, సెక్రెటరీ లు పెండ్లి రమ్య, పురెల్లి ఆకాష్, జంజర్ల అమల, ఇరుగురాల.శ్రీనివాస్, అల్లి రామ్మోహన్, గుండ్రాతి శ్యామ్, పంబాటి పోషం, ఉపాధి ఈసీ రాసకొండ లక్ష్మణ్, టి.ఏ లింగాల సుప్రియ, ఎలబోయిన. మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య రాముల వారి అక్షింతలు

**సూర్య-పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి మండలం లోని కొత్తపల్లి గ్రామంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం గడపగడపకు అయోధ్య రాముల వారి అక్షింతలను పంపిణీ చేశారు. ఏళ్ల చరిత్ర గల అయోధ్య లో నిర్మించిన రామాలయం ప్రారంభోత్సవ నేపథ్యంలో గ్రామంలో గడప గడపకు రాముల వారి అక్షింతలు పంపించగా ప్రతి ఇంటికి అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శిలారపు సత్యం, భక్తులు ఎలబోతారం శంకర్, మెట్టు లింగయ్య, మెట్టు సమ్మయ్య, క్రాంతి లెనిన్ , సబ్బు సతీష్, చాట్ల సతీష్, మహేష్, అక్షయ్, విశ్వ తేజ, అశ్విన్, రాకేష్ ఉన్నారు.

## కార్మిక కబడ్డీ పోటీలను విజయవంతం చేయండి

**సూర్య మంథని**



ఈనెల 18,నుండి21 తేదీలలో నిర్వహింప తలపెట్టిన కార్మిక కబడ్డీ పోటీలలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని గౌతమి అసంఘటిత కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి కోరారు.మంథని అంబేద్కర్ చౌరస్తా లో బుధవారం నాడిక్కడ కబడ్డీ పోటీల ఫ్లెక్సీ ని మంథని హమాలీ సంఘం కార్యదర్శి రంగు శంకర్ ఆవిష్కరించారు. పోటీలో పాల్గొన దలచిన క్రీడాకారులు 300 రూపాయలు ఎంట్రీ ఫీ చెల్లించి టిం పేరు నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకొనే వారు 15 వ.తేదీ సాయంత్రం 5.00 గంటల లోపుగా మంథని అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి క్రీడాకారులు మాత్రమే ప్రవేశ రుసుం అందజేయాలని మారుతి వెల్లడించారు. నియోవర్గ స్థాయిలో పనిచేసే హమాలీలు, ఆటో యూనియన్ డ్రైవర్లు, మిల్లుల వర్కర్స్,పెట్రోల్ పంపు ల పని చేసేవారు .ఇత్యాది రంగాలలో లేబర్ ఆక్ట్ కు లోబడిన కార్మికులు కబడ్డీ క్రీడలలో విజయ వంతం జరిగేలా సహకరించాలని అన్నారు.ఈక్రమంలో కార్మిక కబడ్డీ ప్రేమికులకు, వ్యాపార,క్రీడా వర్గాలు చేయూత గా నిలవాలని కోరారు. కబడ్డి పోటీలు నిర్వహక కమేటీ ప్రతినిధులు షరీఫోద్దీన్ ,క్రైశెట్టి సురేష్ లతో పాటు సి ఐ టి యు నాయకులు బూడిద గణేష్ లు పాల్గొన్నారు.

## సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య ముత్తారం**



సావిత్రి భాయి పూలే జయంతిని పురస్కరించుకొని జడ్పీహెచ్ఎస్ అడవి శ్రీరాంపూర్ పాఠశాలలో ఉపాధ్యాయులు ఇరుగురాళ్ల ఓదెలు అధ్యక్షతన గణిత మేళా నిర్వహించడం జరిగింది. గణిత మేళా కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ దొడ్డ గీత రాణి బాలాజీ, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ చక్రపాణి, పాఠశాల పోషకులు అశోక్, ఉపాధ్యాయులు శ్రీధర్ రావు, మహిపాల్ రెడ్డి, రాజయ్య, రజిత, రామ్ రెడ్డి, రాజకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత భాయి పూలే 194వ జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయినటువంటి సావిత్రి భాయి పూలే 194వ జన్మదినం వేడుకలను బుధవారం కల్వచర్ల గ్రామం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, హిల్ - ఫోర్ట్ హై స్కూల్ మరియు సాయి ప్రగతి విద్యానికేతన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా ఉపాధ్యాయినిలందరికీ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల. శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## యూత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం.

### నవ చైతన్య యూత్ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



నవ చైతన్య యూత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ పేర్కొన్నారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఊషన్నపల్లి గ్రామానికి చెందిన నవచైతన్య యూత్ అసోసియేషన్ ఎన్నికలు సభ్యుల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి నిర్వహించారు. యూత్ అధ్యక్షునిగా ముస్కు శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా అనుముల రాజిరెడ్డి, సహాయ కార్యదర్శిగా ఆకారపు రమణారెడ్డి, కార్యదర్శిగా ముస్కు రామన్న, కోశాధికారిగా అనుముల రాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ముస్కు శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నందులకు యూత్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ కరోనా సమయంలో గ్రామంలో నీ పేద కుటుంబాలకు యూత్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గత 20 సంవత్సరాలుగా గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సభ్యుల సహకారంతో యూత్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో హుస్సేన్ మియా వాగులోకి ఎస్సారెస్పీ నీటి విడుదల

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు చొరవతో బుధవారం ఎస్సారెస్పీ కెనాల్ నీటిని హుస్సేన్ మియా వాగులోకి విడుదల చేశారు. బుధవారం ఎమ్మెల్యే విజయ రమణారావు ఎస్ ఆర్ ఎస్ పి, ఎస్ సి తో మాట్లాడి నీటిని హుస్సేన్ మియా వాగులోకి విడుదల చేయాలని, రైతులు యాసంగి పంటల కోసం దుక్కులు సాగు చేసుకుని నీటి కోసం ఎదురుచూస్తున్నారని నీటిని తప్పనిసరి విడుదల చేయాలని సూచించారు. స్పందించిన ఎస్ సి, డి ఈ కి ఆదేశాలు జారీ చేశారు. కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రేవెల్లి మెయిన్ కెనాల్ ఏస్ కే ఎఫ్ వద్దగల షెటర్ ను పైకి లేపి హుస్సేన్ మియా కాల్వల ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చొరవతో ఎస్సారెస్పీ కాలువ



మరమ్మతులు చేపట్టినట్లు, హుస్సేన్ మియా వాగులోకి నీటిని విడుదల చేసినట్లు తెలిపారు.పెద్దపెల్లి మండలం గుర్రం పల్లె నుంచి కాల్వ శ్రీరాంపూర్ మండలం ఎదులాపూర్ వరకు డి 83 ఉపకాల్వ 22 ఆర్ ఎస్ డి 4 కాలువ పూర్తిగా చెడిపోయి ఎస్సారెస్పీ కాలువ నీరు ఎదులాపూర్ తో పాటు పలు గ్రామాల రైతుల పంటలకు సాగునీరందకఇబ్బంది పడుతున్న విషయాన్ని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారని దీనిపై స్పందించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రెండు ఎక్స్ వేటర్స్ ద్వారా ఎస్సారెస్పీ కాలువలో ఉన్న చెత్తను, మట్టిని తొలగిస్తున్నట్టు సారయ్య గౌడ్ తెలిపారు. కాలువ చెత్త మట్టి తొలగించడంతోపాటు కాలువకు అక్కడక్కడ సిమెంటు పగలు ఏర్పడ్డాయని వాటిని కూడా మరమ్మత్తులు చేపిస్తున్నామన్నారు. రెండు రోజుల్లో ఎస్సారెస్పీ కాల్వ ద్వారా, మరియు హుస్సేన్ మియా వాగు ద్వారా రైతులకు సాగునీరు అందించి యాసంగి పంటలను ఆదుకుంటామన్నారు. అధికారులతో మాట్లాడి హుస్సేన్ మియా వాగులోకి నీటిని విడుదల చేయించి, ఎన్నో ఏళ్లుగా పూడికతో నిండిపోయిన ఎస్సారెస్పీ కాలువ మరమ్మతులు చేయిస్తున్న ఎమ్మెల్యే విజయ రమణారావుకు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేన సదయ్య, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సజ్జు, ఎండి కలిముద్దీన్, తదితరులు ఉన్నారు.

# దరఖాస్తు దారులకు ఇబ్బందులు తలెత్తకుండా కనీస ఏర్పాట్లు చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు దారులకు ఇబ్బందులు కలుగకుండా కనీస ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.బుధవారం హుజురాబాద్ మండలం వెంకట్రావ్ పల్లి, సిర్సపల్లి గ్రామాలతో పాటు హుజూరాబాద్ పురపాలక సంఘ కార్యాలయంలో 14, 24 వార్డుల కొరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన కేంద్రాలకు వచ్చే దరఖాస్తు దారుల ఇబ్బందులు తలెత్తకుండా టెంట్, మంచినీరు, కుర్చీల వంటి కనీస ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కేంద్రాలకు వచ్చే వయోవృద్ధులు, వికలాంగులు, మహిళల కొరకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని. రేషన్ కార్డు కొరకు తెల్లకాగితం పై ఇచ్చే దరకస్తులతో పాటు కార్డు కొరకు దరకాస్తు



చేసుకున్న రశీదులను కూడా తీసుకోవాలని, ఇప్పటికే సమర్పించిన దరఖాస్తు దారుల నుండి రేషన్ కార్డుల రశీదులను తీసుకుని దరకాస్తులకు జతపరచాలని తెలిపారు . కేంద్రాలను నిర్వహించే గ్రామాలు, వార్డుల వారీగా దరఖాస్తుల పంపిణీ పూర్తి కావాలని, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఈ నెల 6వ తేది వరకు కొనసాగాలని, వచ్చే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని ఆదేశించారు. దరఖాస్తు నమోదులో అవసరమైన వారికి సహాయాన్ని అందించాలని తెలిపారు. కిరాయి ఇంట్లో ఉండేవారి పేరున కరెంట్ మీటర్ ఉండదు కాబట్టి దరఖాస్తుపై కిరాయి ఇంటి దారుగా నమోదు చేయాలని సూచించారు.కేంద్రాలకు వచ్చిన దరకస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేంద్రం వద్ద దరఖాస్తును రాయలేని వారి కొరకు సహాయకులను ఏర్పాటు చేయాలని, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి వాతావరణంలో వస్తున్న మార్పులతో వచ్చే సీజనల్, ఇతర వ్యాధుల కొరకు మందులను అందుబాటులో ఉంచుకొని అవసరమైన వారికి అందించాలని ఆదేశించారు. ఏ రోజు కారోజు వచ్చిన దరఖాస్తులను ఎక్సల్ ఫార్మాట్ లో నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఆర్డీఓ రాజు, మున్సిపల్ కమిషనర్ సమయ్య, ప్రత్యేకాధికారి పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ పై హత్యాయత్నం

## -ఆరోపించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య జమ్మికుంట**

హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావుపై షాద్ నగర్ నియోజకవర్గం లోని కొత్తూరు పట్టణంలో బుధవారం సుపారి హత్యకు ప్రయత్నం జరిగిందని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆరోపించారు కాంగ్రెస్ నాయకుడు పొనగంటి మల్లయ్య శ్యాంసుందర్ రెడ్డి అనే వ్యక్తితో కలిసి ప్లాన్ వేశారని పాడి కౌశిక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జమ్మికుంట చైర్మన్ తక్కలపల్లి రాజశేఖర్ పై హత్యాయత్నానికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కొత్తూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జమ్మికుంట కౌన్సిలర్లను పొనగంటి మల్లయ్య తీసుకువచ్చి ఒక రిసార్ట్ లో దాచారని, వారిపై శారీరకంగా మానసికంగా హింసలకు గురి చేస్తున్నారని తెలిసి ఇక్కడికి వచ్చిన చైర్మన్ పై హత్యాయత్నానికి పాల్పడినట్టు తెలుస్తుందన్నారు. రిసార్ట్ లో దాచిపెట్టిన కొంతమంది కౌన్సిలర్లు తమను నిర్బంధించి చిత్రహింసలకు గురి చేస్తున్నారని చెప్పడంతో వారిని వెతుకుతూ వచ్చిన వారిపై పొనగంటి మల్లయ్య వర్గీయులు చంపే ప్రయత్నం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ప్రజా పాలన చేస్తామంటూ మరోవైపు హత్య రాజకీయాలకు తెరతీస్తుందని అన్నారు. హత్య యత్నానికి పాల్పడిన వారిని వెంటనే అదుపులోకి తీసుకొని శిక్షించాలని లేనియెడల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో భారీ ఆందోళన దిగుతామని హెచ్చరించారు.

# సావిత్రిబాయి జీవితం మహిళలకు ఆదర్శం

## - ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవితం నేటి మహిళలకు ఆదర్శం అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో వేరువేరుగా సావిత్రిబాయి పూలే 192 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే పేద పిల్లలకు పాఠశాలను ఏర్పాటు చేసి ఉపాధ్యాయురాలుగా అవతరించి వారికి విద్యాబుద్ధులను నేర్పించిందని అన్నారు. ప్రజల కోసం మహిళల కోసం ఎన్నో ఆశ్రమాలను నిర్మించి మహిళ లోకానికి ఆదర్శప్రాయంగా ఆమె నిలిచారని అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు బొరగాల తిరుమల, మేరీ స్వరూప, రాణి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పూలే జయంతి కమిటీ గౌరవ అధ్యక్షులు ఎండి. ఖలీద్ హుస్సేన్, అధ్యక్షుడు బుర్ర కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఉప్పు శ్రీనివాస్ పటేల్, తులసి లక్ష్మణ మూర్తి, జలీల్, కొలిపాక సమ్మయ్య, ఎర్ర బొజ్జు నారాయణ, అంబేద్కర్ జయంతి కమిటీ గౌరవ అధ్యక్షులు వేల్పుల రత్నం, అధ్యక్షుడు ఎర్ర శ్రీధర్, డాక్టర్ తడికమల్ల శేఖర్, వేల్పుల ప్రభాకర్, బోరగాల సారయ్య, మానవ వికాస రాష్ట్ర కార్యదర్శి రో%శీ%టాల బుచ్చయ్య, భోగం రమేష్, కొలిపాక సారయ్య, సుందరయ్య, సంతోష్, శివ, కోటేశ్వరరావు, రొంటాల సుమన్, జమదగ్ని, చందుపట్ల జనార్ధన్, బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత, సొల్లు సునీత, రమేష్, గోపి, ఎండి. తౌసిఫ్, కుడికాల శ్రీనివాస్, మోరే సతీష్ ,దాట్ల ప్రభాకర్, వివిధ కుల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన కన్నూరి రామకృష్ణ (22) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై టి శ్రీనివాస్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పెగడపల్లి గ్రామానికి చెందిన కన్నూరి రామకృష్ణ గత కొంతకాలంగా కిడ్నీలో రాళ్లు రావడంతో కడుపునొప్పి భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతుండేవాడు. చికిత్స చేయించుకుని మందులు వాడుతున్నప్పటికీ నొప్పి తగ్గక పోయేసరికి బాధ భరించలేక చచ్చిపోతానంటూ కుటుంబ సభ్యులతో పలుమార్లు చెబుతూ బాధపడు తుండే వాడు. ఇదే క్రమంలో కడుపునొప్పి రావడంతో భరించలేక జీవితంపై విరక్తి చెంది మంగళవారం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స మంగళవారం రాత్రి పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ వివరించారు. ఈ మేరకు మృతుని తండ్రి కన్నూరి విజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

# లస్మక్కపల్లి లో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం అర్హులైన లబ్ధిదారుల నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు దరఖాస్తులకు గడువు ప్రకటించిన విషయం తెలిసిందే. 6 గ్యారంటీలకు లబ్ధిదారుల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా దరఖాస్తుల విషయంలో ప్రజల యొక్క సందేహాలను కాంగ్రెస్ నాయకులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మద్దుల ప్రశాంత్, దాసరపు ప్రభుదాస్, దాసరపు రాకేష్, యేసు రవి, లక్ష్మణ్, కుమార్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

# హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్

**సూర్య, జమ్మికుంట రూరల్**



కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కాంగ్రెస్ 6 గ్యారంటీలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. ఆయన బుధవారం వావిలాల గ్రామంలో ప్రజా పరిపాలన దరఖాస్తు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

## - ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా జనవరి 1వ తేది నుండి 31 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు. జిల్లా ప్రజలు సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# శ్రీరాములవారి కృపకు పాత్రులమవుదాం

## - రాణి రుద్రమ రెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఈనెల 22న మనందరం దీపావళి చేసుకుందాం.... శ్రీరాములవారి కృపకు పాత్రులు అవుతామని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి పిలుపునిచ్చారు.ఈనెల 22న అయోధ్యలో రామ మందిర నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభమ వుతున్న నేపథ్యంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో ఇంటింటికి శ్రీరాములవారి అక్షింతల్ని పంపిణీ చేస్తుండగా బుధవారం రోజున సిరిసిల్ల పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో బి వై నగర్ లో ఇంటింటికి అక్షింతల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా రాణి రుద్రమరెడ్డి మాట్లాడుతూ భవ్యమైన నిర్మాణం పూర్తి చేసుకున్న అయోధ్య రామాలయం ఈనెల 22న పున: ప్రారంభం జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరం ఆరోజున దీపావళి పండుగను జరుపుకోవాలని ప్రతి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించాలని కోరారు.అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను కుటుంబ సభ్యులంతా నెత్తిపై చల్లుకొని పునీతులు కావాలని పిలుపునిచ్చారు.తమ ఇండ్లలో ఐదు దీపాలను వెలిగించి ఆ శ్రీరాముని కృపకు పాత్రులు కావాలని రాణి రుద్రమ రెడ్డి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ కోకన్వీనర్ ఆడెపు రవీందర్,పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్,నరేష్, తడక కమల తదితరులు పాల్గొన్నారు.

# ప్రహరి గోడను తొలగించిన పోలీసులు

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని ప్రధాన దేవాలయం అయినా త్రిశక్తి ఆలయ ప్రధాన తూర్పు ద్వారంకి అడ్డుగా కట్టిన ప్రహరి గోడను కూల్చి వేయాలని వచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం ప్రహరి గోడను పోలీసులు తొలగించారు. ఆలయ కమిటీ వారు తెలిపిన వివరాల ప్రకారం త్రిశక్తి దేవాలయం తూర్పు ద్వారం కి అడ్డుగా మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గోడను నిర్మించారని తెలిపారు. త్రిశక్తి దేవాలయ కమిటీ సభ్యులు వెంటనే ఈ విషయాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ దృష్టికి మరియు పోలీస్ సిబ్బందికి తెలియజేశారు. వెంటనే వారి స్పందించి స్థానిక సీసీటీవీ ఆధారంగా గోడను నిర్మించిన వ్యక్తులను పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు, తక్షణమే గొడనూ తొలగించాలని సూచించారు. అనంతరం త్రిశక్తి ఆలయ కమిటీ అభివృద్ధి వారు ఎమ్మెల్యే మరియు పోలీసు సిబ్బంది కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సవాళ్లను ఎదుర్కొంటూ సమర్థవంతంగా ముందుకు సాగాలి.

### -శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పోలీసులు విధి నిర్వహణలో సవాలను ఎదుర్కొంటూ సమర్థవంతంగా ముందుకు సాగాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నేర సమీక్ష సమావేశం నిర్వహించి గత సంవత్సరంలో నమోదైన నేరాలు తీసుకున్న చర్యలను సమీక్షించారు. పెండింగ్లో వున్న కేసులకు సంబందించిన స్థితిగతులను సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు,కేసులు పెండింగ్ లో లేకుండా దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది భవిష్యత్తులో ఎదురైయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ నూతనోత్సాహంతో ముందుకు సాగుతూ



ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విజుబుల్ పోలిసింగ్ కీలకం అన్న ఎస్పి, విజుబుల్ పోలీసింగ్ లో భాగంగా విలేజ్ పోలీస్ అధికారులు, పెట్రో కార్, బ్లూ కోల్ట్ సిబ్బంది తరచూ గ్రామాలలో పర్యటిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించాలన్నారు. నూతన సంవత్సరంలో మహిళా రక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతూ అభయ అప్,బస్ లో భరోసా ,ఆపరేషన్ జ్వాల కార్యక్రమాలను పకడ్బంది గా అమలు చేయాలన్నారు. జిల్లాలో మాధకద్రవ్యాలను నిర్ములించడమే లక్ష్యంగా అధికారులు పని చేస్తూ గంజాయి రహిత జిల్లాగా మార్చలన్నారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి విద్యార్థినీ, విద్యార్థుల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ క్లబ్స్ ద్వారా మాధకద్రవ్యాల వల్ల కలుగే అనార్ధాల పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారులు తగు చర్యలు తీసుకోవడం పాటు రోడ్డు ప్రమాదాలపై లోతైన విశ్లేషణ చేసి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు ఉదయ్ రెడ్డి, నాగేంద్రచరి, రవికుమార్, సి.ఐ లు ,ఎస్.ఐ లు,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## పూలేని ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలి

### - జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి సావిత్రి భాయి పూలే అని ఆమెను ప్రతి ఒక్క మహిళ ఆదర్శంగా తీసుకొని చైతన్యవంతులు కావాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి పిలుపు నిచ్చారు. సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా ఎస్ టియుటిఎస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా ఉత్తమ మహిళ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి హాజరయ్యారు. సావిత్రీ భాయి పూలే చిత్రపటానికి పలువురు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ అరుణ మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి సావిత్రి భాయి పూలే అని కొనియాడారు. సమాజంలో రుగ్మతలను రూపుమా పడానికి విశేష కృషిచేసిన సామాజిక ఉద్యమ కారిణి సావిత్రిబాయి పూలే అని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని గత ప్రభుత్వంలో కెసిఆర్ విద్య రంగానికి పెద్ద పీట వేశారు. మన ఊరు మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలు సకల సౌకర్యాలతో కార్పొరేట్ పాటశాలలకు ధీటుగా తయారు చేశారని అన్నారు. ఈ సమావేశా అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను మెమొంటో,శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాల య సంస్థ చైర్మన్ అకునూరి శంకరయ్య,జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్,సెక్టరియల్ ఆఫీసర్స్ శైలజ,పద్మజ,ఎస్ టియుటిఎస్ అధ్యక్షులు లక్ష్మణ్, కార్యదర్శి సదానందం,ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## ఒడ్డేరుల హక్కులను సాధించుకుందాం.. సూర దేవరాజ్

**సూర్య సిరిసిల్ల టౌన్**




గత ప్రభుత్వాలు ఒడ్డేరులను చిన్నచూపు చూశాయని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తమ హక్కులను సాధించుకుంటామని సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సూర దేవరాజు అన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సూర దేవరాజు మాట్లాడుతూ వడ్డెర సంఘం హక్కుల కొరకు ఉద్యమించాలని,వడ్డెరను ఎస్టీ జాబితాలో చేర్చేంత వరకు కృషి చేయాలని అన్నారు. మైనింగ్ లో వడ్డెర్లకు రిజర్వేషన్ కల్పించేంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ ప్రధాన కార్యదర్శి పీట్ల వెంకటేష్,తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దండగుల తిరుపతి, జిల్లా నాయకులు పల్లపు రాజేందర్, వేముల వెంకటేష్, కొమరి రాజు, దండుగుల సంతోష్, మడియ నాగయ్య, గండికోట ప్రశాంత్,గొల్లం తిరుపతి,జేరిపాటి వెంకటి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. రాజన్న సిరిసిల్ల వడ్డెర సంఘం గౌరవ అధ్యక్షులుగా కొమ్ముురాజుల ఐలయ్య, సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జిగా ధారంగుల ఎల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సల్లంగుల బాలకృష్ణ, జిల్లా కార్యదర్శిగా వేముల రాములు, జిల్లా సహాయ కార్యదర్శిగా పల్లపు శ్రీనివాస్,జిల్లా సంయుక్త కార్యదర్శి గండికోట రమేష్,జిల్లా ప్రచార కార్యదర్శి పసుపుల బాలకృష్ణ లను ప్రకటించారు.



## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం అధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు,మహిళ విముక్తి ఉద్యమానికి మార్గదర్శ కురాలు, సత్యసాదనకు ప్రతీక సావిత్రి భాయి పూలే. సావిత్రిబాయి బాల్య వివాహం చేసుకున్న స్త్రీ,అక్షర జ్ఞానం లేని మగువ. భర్త మహాత్మ పూలే ప్రోత్సాహంతో స్వతహాగా చదువుకున్న ధీశాలి. బహుజన పేద మహిళల కోసం పాఠశాలలను, మహిళా సేవా మండలిని స్థాపించారు. నిరుపేద మహిళలకు ధైర్యాన్ని నూరిపోసి,జ్ఞానాన్ని అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన కాంత దర్శినని అన్నారు. ఎన్నో అవమానాలు,ఆటంకాలను ఎదుర్కొని నిరుత్సాహ పడకుండా ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మట్టే, శ్రీనివాస్, నవీన్, అడిగొప్పుల, జగన్, వంశీ, పవన్, గణేష్, నరేష్, తిరుపతి, హరిప్రియ ,శ్రీజ, రమ్య, అఖిల, సౌమ్య, రజినీ, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతాం..

### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య బోయినపల్లి**

గంగాధర మండలం మధురనగర్, మల్లాపూర్ గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 6 గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని మహిళల కళ్ళలో సంతోషాన్ని చూడటానికి ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రెండు గ్యారెంటీలను అమలు చేశారు. మిగిలిన నాలుగు గ్యారంటీలను విజయవ ంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రానున్న రోజుల్లో మిగిలిన నాలుగు గ్యారెంటీలను అమలు చేస్తాము. ప్రజలు పాలనను సద్వినియోగం చేసుకొని దరఖాస్తులు సమర్పించాలి. అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందేలా కృషి చేస్తాము. కార్యక్రమంలో జడ్పిటిసి పుల్కం అనురాధ - నర్సయ్య, సింగిల్ విండో వైస్ ఛైర్మెన్ వేముల భాస్కర్, సర్పంచులు వేముల లావణ్య- అంజి, ఆకుల శంకరయ్య, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.






## ప్రజా పాలన గ్రామ సదస్సును పరిశీలించిన అదనపు కలెక్టర్ పూజారి గౌతమి

**సూర్య బోయినపల్లి**



బోయినీ పల్లి మండలం రామన్న పేట గ్రామం లో, గ్రామపంచాయతీ వద్ద బుధవారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సదస్సును జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ పూజారి గౌతమి పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకునేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నల్ల రాజేందర్ రెడ్డి, ఏవో ప్రణీత, ఏపిఎం జయసుధ, సర్పంచ్ కన్నం మధు, అధికారులు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బుధవారం ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయినిలను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు మహెూన్నతమైన లక్ష్యసాధకురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. దేశంలోనే అణగారిన వర్గాలకు విద్యాలయాన్ని ప్రారంభించి విద్యాబుద్ధులు నేర్పిన ధీరవనిత పూలే అని ఆడపిల్లలకు విద్యనందించుటకు 1951వ సంవత్సరం లో పాఠశాల పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తిపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, పడాల సురేష్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్లలోని గాంధీ చౌక్ లో ఈరోజు తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే 193వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షుడు జూకంటి జగన్నాథం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలని, తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో చదువుకు శ్రీకారం చుట్టారని ఆమె అతని వద్దనే అక్షరాలు దిద్దుకుని అనేకమంది స్త్రీలను అక్షర బోధన వైపు నడిపించారని అన్నారు. సమాజంలో ఉన్న అసమానతల్ని రూపుమాపడానికి ప్రయత్నం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆడెపు లక్ష్మణ్,అధ్యక్షుడు వెంగలి నాగరాజు,జనపాల శంకరయ్య వెంగలి లక్ష్మణ్,చిటికెన కిరణ్ కుమార్, బూర దేవానందం,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరిని చైతన్య పరచడమే లక్ష్యంగా కార్యక్రమాలు

## -సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోయిన వెంటనే 1930 నెంబర్ కి ఫోన్ చెయ్యండి

## -రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి

**సూర్య-గోదావరిఖని:**
సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు సైబర్ జాగృతి దివస్ కార్యక్రమం లో భాగంగా బుధవారం పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని కళాశాలు, స్కూల్స్ లలో ఆర్థిక నేరాలు, ఆర్థికేతరా నేరాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి తెలిపారు. నేడు సమాజం లో జరుగుతున్న సైబర్ నేరాలకు సంబంధించి ఓటీపీ ఫ్రాడ్స్, బయోమెట్రిక్, క్రెడిట్ కార్డ్స్ రిలేటెడ్ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఆన్లైన్ పే మెంట్స్, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్, నకిలీ సిమ్ కార్డ్స్, లోన్ యాప్స్, నకిలీ వెబ్ సైట్స్ పై తమ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోయిన వెంటనే www.cyber-crime. gov.in వెబ్సైట్ లో ఫిర్యాదు నమోదు చేయాలని, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ వినియోగం పెరిగిపోవడంతో సైబర్ మోసాలు వెలుగులోకి వస్తున్నాయని, సైబర్ నేరగాళ్ల అమ్మాయి మాటలు నమ్మి వారి ఉచ్చులో పడి ఆర్థికంగా నష్టపోయి కుటుంబాలకు నష్టం కలిగే పనులు చేయకూడదని సిపి సూచించారు. క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని మొబైల్ కు మెసేజ్ గాని కాల్ వస్తే నమ్మకూడదని, ముఖ్యంగా మెసేజ్ లో ఉండే లింక్ పై ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయకూడదని, అలా చేస్తే మీ క్రెడిట్ కార్డు లో ఉన్న డబ్బులు మొత్తం మాయమైపోతాయని హెచ్చరించారు. నమ్మదగిన వెబ్సైట్ లలో మాత్రమే ఆన్లైన్ షాపింగ్ చేయాలని, తక్కువ ధర కు బట్టలు, వస్తువులు వస్తున్నాయని ఆశపడితే భారీగా మోసపోతారని విషయాన్ని గమనించాలని సూచించారు. క్రెడిట్, డెబిట్ కార్డు స్వైప్ చేసేటపుడు సీక్రెట్ పిన్ నెంబర్ ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడాలని, పిన్ నెంబర్ ను మనమే ఎంటర్ చేయడం ద్వారా ఎటువంటి మోసాలకు ఆస్కారం ఉండదని, డెబిట్, క్రెడిట్ కార్డులకు సంబంధించిన ఓటీపీ



నెంబర్లు ఇతరులకు చెప్పరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్లు కొన్ని మెసేజ్ లు పంపుతూ అందులో పేర్కొన్న టాస్క్ పూర్తి చేస్తే డబ్బులు మీ ఖాతాలో వేస్తామని చెప్పి మోసాలకు పాల్పడుతున్నారని, ఇన్స్టాగ్రామ్ ఖాతా లను ఫాలో అవుతూ, వాటిని ఓపెన్ చేసి స్క్రీన్ షాట్ తీసి పంపితే డబ్బులు పంపుతామంటూ చెప్పే వారి మాటలు నమ్మకూడదని కోరారు. యూ ట్యూబ్ వీడియోలకు లైక్ కొడితే మీ ఖాతాలో డబ్బులు వేస్తామని, హొటళ్లు, రెస్టారెంట్లకు రేటింగ్ ఇచ్చినందుకు డబ్బులు ఇస్తామని, సినిమా రివ్యూలకు రేటింగ్ ఇస్తే మీ బ్యాంకు ఖాతాలో డబ్బులు వేస్తామని వచ్చేటువంటి అడ్వర్టైజ్మెంట్స్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మన వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు అడుగుతున్నారంటేనే అనుమానించాలని, అపరిచిత వ్యక్తులు ఆన్లైన్లో మనకు పంపే మెసేజ్ లను నమ్మవద్దని సిపి రెమా రాజేశ్వరి మరో మారు విజ్ఞప్తి చేశారు.

# కెడిసిసి బ్యాంక్ అందించే ఋణాలను సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
కెడిసిసిబి ద్వారా ఆందించే ఋణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి సాంకేతిక కమిటి సమావేశం (డిఎల్టిసి)లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు కొరకుఇస్తున్నా టర్మ్ లోన్ ను, అంతర్ పంటలకు కెడిసిసిబి ద్వారా ఇస్తున్నా ఋణము పంటసాగు చేయు రైతులు సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరము నకు గాను ఉద్యనవన పంటలు, వర్కింగ్ క్యాపిటల్, పాడి పశువులు, చేపల పెంపకం, పౌల్ట్రీలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ను ఉమ్మడి జిల్లాకు ప్రతిపాధించి, రాష్ట్రస్థాయి సాంకేతిక సమావేశమునకు సిఫారసు చేశారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిడియం జయప్రకాశ్, కేడీసీసీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ, కరీంనగర్, జగిత్యాల జిల్లాల ఎల్డియంలు ఆంజనేయులు, వెంకట్ రెడ్డి, కరీంనగర్, రాజన్నసిరిసిల్లా జిల్లాల వ్యవసాయాధికారులు శ్రీధర్, వి. బాస్కర్, పశువైద్యాధికారి నరేందర్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, ఇతర అధికారులు, బ్యాంకు మెనేజర్లు, రైతులు పాల్గోన్నారు.



# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు

## - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సూర్య మంథని**
ప్రజా పాలన కార్యక్రమం ద్వారా వచ్చే దరఖాస్తులను పరిశీలించి నిర్దేశిత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంథని మండలం ఎక్లాస్పూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు.ప్రభుత్వ గ్యారంటీలతో పాటు, ఇతర సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఇతర దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని, జిల్లా యంత్రాంగం పరిధిలో ఉన్న సమస్యలు అన్నిటినీ పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు.ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్యారంటీ పథకాలతో పాటు ఏ ఇతర అంశంపై ప్రజలు అధికంగా దరఖాస్తు సమర్పిస్తున్నారనే అంశాన్ని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డుల కోసం అధికంగా దరఖాస్తులు వస్తున్నాయని తెలుసుకున్న కలెక్టర్ ప్రత్యేక కౌంటర్ ద్వారా సదరు దరఖాస్తులను స్వీకరించి వివరాలు కంప్యూటర్లో నమోదు చేయాలని సూచించారు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చి సమర్పించే ప్రతి దరఖాస్తును తీసుకోవాలని, దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని ఆయన పేర్కోన్నారు. ఎక్లాస్ పూర్ గ్రామంలో డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువకులకు ఉపయోగపడే విధంగా రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయడానికి ఒక గదిని ఎంపిక చేయాలని, అవసరమైన పుస్తకాలు, ఇతర సామాగ్రి అందించడం జరుగుతుందని కలెక్టర్ గ్రామ సర్పంచ్ కు సూచించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఇంటి వద్ద కొంత సమయం చదువుకోవాలని, జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. కలెక్టర్ వెంట ఎంపీపీ కొండా శంకర్, సర్పంచ్ సదానందం, ప్రజా ప్రతినిధులు, ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, సంబంధిత అధికారులు, అంగన్వాడి ఆశా కార్యకర్తలు, రెవెన్యూ, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో దిన పత్రికల పాత్ర కీలకం

## - సూర్య 2024 క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల**
ప్రజా సమస్యల పరిష్కారం లో దిన పత్రికల పాత్ర కీలకం అని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో సూర్య దిన పత్రిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి తమ కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకు రావడం వల్ల ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. పత్రికా రంగంలో పని చేసే జర్నలిస్టులు విధి నిర్వహణలో ప్రజలకు, అధికారులకు వారధిలా ఉంటూ అంకిత భావంతో పని చేస్తున్నారని కొనియాడారు. సమాజంలో జర్నలిస్టుల సేవలు అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్ భీమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకుల నాగరాజు, పాత్రికేయులు గుర్రం చంద్ర శేఖర్, గాజుల శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, ఉత్తేమ్ మహేష్, వెంకటేష్, వేముల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు





సూర్య 2024 క్యాలెండర్ ఆవిష్కరించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

# జిల్లాలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలి

## - అక్రమ ఇసుక రవాణాను అరికట్టి, నిర్మాణ రంగం పై ఆర్థిక భారం తగ్గించాలి

## - జిల్లా కలెక్టర్ కు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విజ్ఞప్తి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**
భవన నిర్మాణ రంగంలో ఇసుక ప్రాధాన్యతను వివరిస్తూ, ఇసుకను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు జిల్లా కేంద్రంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు.ఈ మేరకు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ భవనంలో బుధవారం జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషను కలిసి లేఖ అందజేసి, ఇసుక డంప్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో గతంలో నిర్వహించిన ఇసుక స్టాక్ పాయింట్ ను సంవత్సర కాలంగా నిలిపివేయడంతో భవన నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుక అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ గా ఇసుక కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని, దీంతో భవన నిర్మాణాలు చేపట్టే వారిపై అదనపు ఆర్థిక భారం పడుతుందని వివరించారు. గతంలో జగిత్యాలలో నిర్వహించిన ఇసుక స్టాక్ పాయింట్ ను తిరిగి ప్రారంభిస్తే, ఇసుక అక్రమ రవాణా నిలువరించడంతోపాటు, నిర్మాణ రంగానికి ప్రభుత్వపరంగా ఇసుక అందుబాటులోకి వస్తుందని తద్వారా నిర్మాణరంగంపై పడే అదనపు ఆర్థిక భారం కూడా తగ్గే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గతంలో ఇసుక స్టాక్ పాయింట్ దరూరు క్యాంపు రామాలయం సమీపంలో నిర్వహించారని, ఆ స్థలాన్ని ప్రస్తుతం ప్రభుత్వపరంగా ఇతర



అవసరాలకు వినియోగిస్తున్న నేపథ్యంలో జగిత్యాల పట్టణంలో ఇసుక స్టాక్ పాయింట్ కోసం మరోచోట స్థలాన్ని గుర్తించాలన్నారు. జగిత్యాల పట్టణంలో రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన అందుబాటులో ఉన్న సుమారు ఐదు ఎకరాల స్థలాన్ని పరిశీలించాలని అన్నారు. నిర్మాణ రంగానికి ఇసుకను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు జగిత్యాల పట్టణంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ యాష్మి న్ భాషాకు విజ్ఞప్తి చేశారు.

# 24 గంటల్లో వైన్ షాప్ లో దొంగతనాలకు పాల్పడిన నిందితుల అరెస్టు

### -నిందితులను పట్టుకోవడంలో నిఘా నేత్రాల పాత్ర కీలకం - మంథని సీఐ గడిగొప్పుల సతీష్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని లద్నాపూర్ గ్రామంలోని మహాలక్ష్మి వైన్ షాప్ లో దొంగతనం అయిన 24 గంటల్లోనే నిందితులను అరెస్టు చేయడం జరిగిందని మంథని సీఐ గడిగొప్పుల సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రామగిరి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ గడిగొప్పుల సతీష్ మాట్లాడుతూ వైన్స్ లో దొంగతనం జరిగిందని వైన్స్ నిర్వాహకుడు దాడి రజనీకాంత్ ఫిర్యాదు చేయగా రామగిరి ఎస్సై రవి ప్రసాద్ కేసు నమోదు చేసి, నిందితులను పట్టుకోడానికి ప్రత్యేక టీం ఏర్పాటు చేసి ఆ చుట్టుపక్కల లో ఉన్న సీసీ



కెమెరాల ఫుటేజ్ లను సేకరించి నిందితులు ఉపయోగించిన ఆటో మరియు నిందితులను గుర్తించడం జరిగిందని తెలిపారు. మంథని వైపుకి వస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పన్నూరు క్రాస్రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో నిందితులను పట్టుకోవడం జరిగిందని, వారిని వెంటనే అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించి విచారించగా నేరం ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు. నిందితులు పెద్దపల్లికి చెందిన పాన్ షాప్ వ్యాపారం చేసే సయ్యద్ షాపివుద్దీన్, మరొకరు మైనర్ అని తెలిపారు. రూ.98000/- నగదు, టిఎస్01యుబి1000 నెంబర్ గల ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. వారిని రిమాండ్కు పంపిస్తున్నట్టు మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై కటికే రవి ప్రసాద్ మరియు సిబ్బంది కిరణ్, సదానందం లను మంథని సిఐ గడిగొప్పుల సతీష్ ప్రత్యేకంగా అభినందించారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా తిరుపతి గౌడ్

**సూర్య, శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా కాచాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గట్టు తిరుపతి గౌడ్ ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూరు శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా గట్టు తిరుపతి గౌడ్ కి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న కృషిని గుర్తిస్తూ తిరుపతి గౌడ్ ని ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, రాష్ట్రంలో అధికారం చేపట్టి పేద ప్రజలకు ఆరు గ్యారంటీ స్కీం లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. నాపై నమ్మకంతో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ కి, టిపిసిసి మెంబర్ మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ లకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో బీసీ సెల్ మండల అధ్యక్షుడు నాంపల్లి తిరుపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగంపల్లి మల్లారెడ్డి, కేశపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు మొలంగూరు సదానందం, కాచాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, దుర్గం తిరుపతి, జనగం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో ఉద్యమకారులకు సమన్యాయం

**సూర్య, సెంటినరీ కాలనీ :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించిందని తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి అన్నారు . బుధవారం మండలంలోని కల్వచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన అభయ హస్తం 6 గ్యారంటీలలో పాల్గొని తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని దరఖాస్తు చేసుకున్నాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏనాడు ఉద్యమకారులను పట్టించుకోలేదని, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించటంలో భాగంగా ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే భవిష్యత్తులో కూడా ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం విగ్రహానికి పూలదండలు వేసి, వారు చేసిన త్యాగాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రాంప్రసాద్, అందే మారుతి, తాండ్ర నర్సయ్య, బర్ల వంశీ, బర్ల సురేష్, పుల్లూరి వెంకటేష్, సుంకే ప్రసాద్ ఉల్లందుల రమేష్, పొట్ట ప్రేమ్, బుర్ర మహేందర్, బోనగిరి జలపతి, బండి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చేగ్యం బస్సును పునరుద్ధరించాలి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రం నుండి గొల్లపల్లి, అబ్బపూర్, వెల్గటూర్, ముత్తునూర్ మీదుగా చెగ్యం వరకు బస్సును పునరుద్ధరించాలని అఖిల భారత విద్యర్థి సమాఖ్య జగిత్యాల జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ జగిత్యాల ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ జీ.సునీతకు బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు గతంలో జగిత్యాల నుండి చేగ్యాము వరకు మూడు ట్రిప్పులు బస్సును నడిపి ఇప్పుడు నడపడం లేదని మారుమూల గ్రామాలకు సుమారుగా 5 నుండి 10 మంది ఎక్కె వరకు ఆటోలు కదలవు జిల్లా కేంద్రానికి రావడానికి బస్సు సౌకర్యం కూడా అందుబాటులో లేదు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం బస్సు నడపాలని కోరారు. అనంతరం డిపో మేనేజర్ జీ సునీత మాట్లాడుతూ ప్రయాణికుల రద్దీ దృష్ట్యా అదనంగా 16 నూతన బస్సులు డిపోకు అందించాలని పై అధికారులకు తెలిపామని చెప్పారు. వారం రోజుల తర్వాత సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు రాహుల్, సంజయ్, నాయకులు నాగరాజ్, రోహిత్, సతీష్ పాల్గొన్నారు

## ఎమ్మెల్యే విజయ రమణారావుకు ఘన సన్మానం

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును పాలక వర్గం ఆత్మీయంగా సత్కరించారు. పిఏసియస్ కార్యవర్గ సమావేశం అనంతరం చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ తో పాటు డైరెక్టర్లు, సంఘ ఉద్యోగులు, సిబ్బంది ఎమ్మెల్యే విజయ రమణారావును పుష్పగుచ్ఛాలు అందించి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే సంఘం ఆర్థిక స్థితి గతులను, రాబోయే రోజుల్లో సంఘం చేపట్టేబోయే వ్యాపార వివరాలకు సంబంధించిన విషయాలను చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ఎమ్మెల్యే విజయ రమణారావు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు, ధన్నాయక్ దామోదర్ రావు, సాయిరి మహేందర్, అమెరిశెట్టి రాయాలింగం, కుమార్ కిషోర్, గరిగే శ్రీనివాస్, చిలుక సతీష్, రాజయ్య, రఫీక్, చింతల రాజు, సంఘ డైరెక్టర్లు పన్నాల రాములు, ఉస్తేం గణేష్, సురేష్ రెడ్డి, గోపాల్, ఓదెలు, లచ్చయ్య, సుగుణాకర్, రాజయ్య, పద్మ, పోచమ్మ, కమలమ్మ, సీఈవో బూరుగు సంతోష్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## అంగన్వాడి సెంటర్లకు బొమ్మలు బహుకరణ

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూర్ అంగన్వాడి సెక్టార్ పరిధిలోని పూడూరు గ్రామంలోనీ అంగన్వాడి సెంటర్లకు 10000 రూపాయల విలువ చేసే పిల్లలు ఆడుకునే ఆట వస్తువులు,బొమ్మలను పూడూరు గ్రామానికి చెందిన ఎగుర్ల మౌనిక - గణేష్ దంపతులు ఒక్కొక్క అంగన్వాడి సెంటర్ కు 2500 విలువ చేసే బొమ్మలను ..నాలుగు అంగన్వాడి సెంటర్లకు బహుకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు సిడిపిఓ నర్సింగారాణి పూడూరు సెక్టార్ సూపర్వైజర్ సుధారాణి అంగన్వాడీ టీచర్లు పాల్గొని పిల్లల మీద ప్రేమతో బొమ్మలను బహూకరించిన ఎగుర్ల మౌనిక గణేష్ గార్లను అభినందించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న జడ్పీ చైర్మన్ పుట్ట మధు

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన ఎంపీటీసీ కామ స్వరూప-శ్రీనివాస్ కుమారుని వివాహ వేడుకల్లో పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే193 జయంతి

**సూర్య ఓదెల**



ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సమాజ అభ్యున్నతికి చేసిన సేవలను గుర్తు చేశారు. మహిళల హక్కుల కోసం, బాలికల విద్య వికాసం కోసం, సమ సమాజ స్థాపనకు కృషి చేశారని మహిళా సాధికార దిశగా వారి సేవలు చిరస్మరణీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కందుల అశోక్, మేకల సమ్మయ్య, జంగం కొమురయ్య , మాడిశెట్టి శంకరయ్య, జిగురు రాజేందర్ ,అమ్ముల శంకర్, తుమ్మల రమేష్, మా కోటి సదయ్య, బండారి చంద్రయ్య, రాజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన BRS కౌన్సిలర్ ఎంభేరి నాగభూషణం

**సూర్య,కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణానికి చెందిన BRS పార్టీ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

## కారుణ్య నియామక పత్రాలు అందించిన మేయర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం రోజు మేయర్ యాదగిరి సునీల్ రావు పలువురికి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ఆరేపల్లి అన్వేష్ మరియు శ్రీనివాస్ కు ఉద్యోగానికి సంబంధించిన నియామక పత్రాలు అందించి నగరపాలక సంస్థ లో విధుల్లోకి ఆహ్వానించారు. సమర్థవంతంగా తమ విధులు నిర్వర్తించి... ప్రజలకు సేవలందించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ స్వరూప రాణీ, కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి, బండారి వేణు పాల్గొన్నారు.

## ఎస్ఐ ని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఎల్ఏండి ఎస్ఐ బెల్లం చేరాలును బిఆర్ఎస్ యువజన జిల్లా నాయకులు సల్ల మహేందర్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లంక రవి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## తిమ్మాపూర్ సీఐగా స్వామి

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. స్వామిని నియమిస్తూ మల్టీజోన్ వన్ ఐజిపి తరుణ్ జోషి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.టీఎస్ ట్రాన్స్ కోలో పనిచేస్తున్న స్వామి బుధవారం ఐజి కార్యాల యంలో రిపోర్ట్ చేయగా ఆయనను తిమ్మాపూర్ సీఐ గా నియమిస్తూ బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు.

## యశోద హాస్పిటల్ మెగా వైద్య శిబిరం

**సూర్య ఎండపల్లి**



మండలంలోని కొత్తపేట గ్రామంలో బుధవారం సర్పంచ్ కొమ్ము రాంబాబు ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ఉచిత మెగావైద్య శిబిరం కొత్తపేట గ్రామంలో నిర్వహించారు. గుండె నిపుణులు వైద్యులు డాక్టర్ వెంకటాచలం, గుండె నిపుణులు డాక్టర్ సందీప్, ఎముకల డాక్టర్ ప్రీతి, జనరల్ ఫిసిషియన్, తదితర విభాగాల్లో, సీఈజీ, టుడీకో, పరీక్షలు 125 మందికి చేశారు. ఈ కార్యక్రమంలో యశోద సిబ్బంది, హరీష్ రెడ్డి మేనేజర్ శ్రావణ్, సీనియర్ ఎగ్జిక్యూటివ్, సురేష్ ఎగ్జిక్యూటివ్, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రికార్డుల నిర్వహణ లోపంపై ఏరియా

# ఆసుపత్రి సూపరిండెంట్ పై కలెక్టర్ కు ఫిర్యాదు

**సూర్య జగిత్యాల అర్బన్**



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణలో నిర్లక్ష్యం గా వ్యవహరిస్తూ విధులు నిర్వహిస్తున్నారు అంటూ ఆసుపత్రి సూపర్డెంట్ పై సిసిఆర్ సంస్థ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.జగిత్యాల జిల్లాలో గల రెండు ప్రభుత్వ ఆస్పత్రులకు ఒకరే సూపరిండెంట్ ఉండటం తో అన్ని రకాల విభాగాల రిజిస్టర్ లు సరిగా నిర్వహించకుండా వారి కి తోచినట్లుగా నామ మాత్రం గా తప్పుల తడక గా వ్రాసి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారని సంస్థ సభ్యులు ఆరోపించారు. ప్రభుత్వ ధనాన్ని నిరూపయోగం చేస్తున్నారను పరిమితిని మించి కొంత మంది వైద్యులు వారికి తోచినట్టుగా సీఎల్ లు లీవ్ లు పెట్టుకొని ప్రజల ఆరోగ్యాన్ని నరకప్రాయం చేశారనీ వాల్ విమర్శించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ లు లేక ప్రయివేటు ఆస్పత్రి లో డబ్బులు పెట్టె స్తోమత లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నా తనకు ఎటువంటి సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించడం సూపరిండెంట్ కు తగదని తన నిర్లక్ష్యం కారణంగా గతంలో ఎంతో మంది బాలింతలు శిశువులు చనిపోయారని అయినప్పటికీని తన తీరు మారకపోవడంపై,అన్ని విభాగాల , రికార్డ్ ల నిర్వహణ వైఫల్యానికి సూపరిండెంట్ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని సంస్థ ప్రతినిధులు కలెక్టర్ కు వివరించారు. ఇకనైనా సీసీఆర్ సంస్థ అందజేసిన సాక్ష్యాధారాలను పరిశీలించి వెనువెంటనే సూపరిండెంట్ పై చర్యలు తీసుకోవాలని తద్వారా జగిత్యాల జిల్లా ప్రజలకు మేలు జరుగుతుందని సిసిఆర్ సంస్థ సభ్యులు కలెక్టర్ ను కోరారు. ఇక్కడ సిసిఆర్ సంస్థ సభ్యులు గాడి దేవరాజు, ఎస్ ఎం డి ప్రసాద్, జహీరుద్దీన్, శివకృష్ణ, తేజేశ్వర్, కె. రమిజాబి, రాజశేఖర్, మాదన్న, మధు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు వ్యక్తుల రిమాండ్

**సూర్య, శంకరపట్నం**



ఆవును వధించిన కేసులో ముగ్గురు నిందితులను రిమాండ్ కు తరలించినట్టు ఏసీపి జీవన్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో హుజురాబాద్ ఏసీపి జీవన్ రెడ్డి మాట్లాడుతూ మొలంగూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గాజుల పద్మ కుమారస్వామి ఆవును అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు షేక్ తాజ్, మోరే మనోజ్, సద్దాం అనే ముగ్గురు వ్యక్తులు కలిసి సోమవారం రాత్రి దొంగతనంగా ఆవును తీసుకెళ్లి వధించి, ఆ మాంసాన్ని విక్రయించి సొమ్ము చేసుకున్న ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏసీపి జీవన్ రెడ్డి తెలిపారు. ఈ కేసును 12 గంటల్లో చేదించిన హుజురాబాద్ రూరల్ సిఐ సంతోష్ ను, కేశవపట్నం ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి ని, పోలీస్ సిబ్బందిని ఏసీపి జీవన్ రెడ్డి అభినందించారు.



## గర్భిణీ గోమాతను హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని రాస్తారోకో

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

శంకరపట్నం మండలంలో గర్భిణీ గోమాతను కిరాతకంగా హతమార్చిన దుండగులను శిక్షించాలని బుధవారం స్థానిక బిజెపి శ్రేణులు కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. మొలంగూర్ గ్రామానికి చెందిన గాజుల కుమార్ తన గర్భిణీ గోవును ఇంటిముందు కట్టి వేసుకున్నాడని , మంగళవారం అర్థ రాత్రి గ్రామానికి చెందిన కొందరు దుండగులు గోవును అక్రమంగా దొంగలించి హతమార్చారనన్నారు. గర్భిణి గోవును హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని బారతీయ జనత పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాన్నారు. ఈ కార్యక్రమం లోబీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లెల పవన్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొమురయ్య సొల్లు అజయ్ వర్మ, జిల్లా కార్యవర్గ సభ్యుడు జంగ జైపాల్ ,ప్రధాని కార్యదర్శి దాసారపు నరేందర్, ఉపాధ్యక్షులు పెసరి అర్జున్, జానపట్ల రాజిరెడ్డి, సుధ గోని శ్రీనివాస్, ఓబీసీ మోర్చ గౌరవేని శ్రీనివాస్, ఎస్టీ మోర్చ బిజిలి సారయ్య ,గోరక్ష గిరిదర్ లాల్ , సీనియర్ నాయకులు దొంగల సందీప్ రాములు,నూనె కొండాల్ రెడ్డి, శివారెడ్డి,కాటం సమ్మిరెడ్డి, బడగు రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## గోవద నిందితులను కఠినంగా శిక్షించాలి

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండల కేంద్రంలో మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో కరీంనగర్ – వరంగల్ జాతీయ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. మంగళవారం మండలంలోని మొలంగూర్ గ్రామంలో గాజుల పద్మ – కుమారస్వామి కుటుంబం సాదుకున్న ఆవును కొందరు వ్యక్తులు దొంగలించి వధించారని ఆరోపిస్తున్నారు. గోవద చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ మండల నాయకులు డిమాండ్ చేస్తూ ధర్నా రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పుల్లెల పవన్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొమురయ్య, రాష్ట్ర నాయకుడు సొల్లు అజయ్ వర్మ, జిల్లా కార్యవర్గ సభ్యుడు జంగా జైపాల్, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్, దాసరపు నరేందర్, ఉపాధ్యక్షులు పెసర వీరార్జున్, జానపట్ల రాజిరెడ్డి, సుధాగోని శ్రీనివాస్, దొంగల రాములు, శివారెడ్డి, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య రాముని అక్షింతల వితరణ

**సూర్య, మెట్ పల్లి**

పట్టణంలో బుధవారం అయోధ్య రాముని అక్షింతల వితరణ జరిగింది.అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు శ్రీ చెన్న కేశవ స్వామి ఆలయం నుండి చైతన్య నగర్ వరకు ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో, కొలాటాలతో, ఆనందంగా నృత్యాలు చేస్తూ, భజనలు చేస్తూ అక్షింతలు వితరణ కార్యక్రమం ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమం లో శివరామ కృష్ణ తపోవనం ఆశ్రమం కు చెందిన శ్రీ విశోక తీర్థ స్వామి గారు పాల్గొని ప్రసంగించారు.శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు బీజేపీ, వి హెచ్ పి, ఆర్ ఎస్ ఎస్ నాయకులు పొహార్ తుకారాం, మామిడాల కళ్యాణ్, మట్టి భాస్కర్, ఇల్లెందుల శ్రీనివాస్, మైలారం లింబాద్రి, రాంబాబు,రాజశేఖర్, వడ్డేపల్లి చిన్నయ్య, అడ్డగట్ల నర్సయ్య, అధిక సంఖ్య లో భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం

**సూర్య, హుజురాబాద్**

తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా బండి రాజశేఖర్, జనరల్ సెక్రెటరీగా డాక్టర్ గూటం వెంకట రాజిరెడ్డి లతో కూడిన కార్యవర్గాన్ని బుధవారం ఎంపిక జరిగింది. అసోసియేట్ ప్రెసిడెంట్ జి. రాజ మహేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మహేశ్వర్, ట్రెజరర్ గా కృష్ణ ప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ లుగా విశ్వనాధ్ రెడ్డి, తల్లం రమేష్, మహేష్, సురేష్, వైస్ ప్రెసిడెంట్ లుగా కదురు రవి, గోవర్ధన్ రెడ్డి, సంపత్ కుమార్, ఎల్. శ్రీనివాస్, రాంకిషన్, మహిళా ప్రధాన కార్యదర్శిగా కె. మమత, అధికార ప్రతినిధి లుగా మల్లా రెడ్డి, జనార్దన్, అడ్వైజరీ సెక్రటరీలుగా కాకి రాజశేఖర్, రవికుమార్, సాయి చరణ్, జాయింట్ సెక్రటరీలుగా రవీందర్, రాజేశ్వర్, సంపత్ మాథ్స్, ఎం. శ్రీనివాస్ మాథ్స్, రాహుల్ ఆర్ట్స్ కాలేజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా శ్రీధర్, కత్తెరశాల మహిళా జాయింట్ సెక్రటరీగా శైలజ, సరిత, రేణుక, మహిళా కార్యదర్శులుగా కరుణ కెమిస్ట్రీ, లలిత, ప్రచార కార్యదర్శులు రమేష్, రాజశేఖర్ చొప్పదండి, రాజు కెమిస్ట్రీ, కార్యవర్గ సభ్యులు గా రాజశేఖర్ ఎకనామిక్స్, సురేష్ కెమిస్ట్రీ, సుహాసిని, జ్యోత్స్న తదితరులు ఎంపికయ్యారు.






## 20 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు విజయవంతం

**సూర్య మంథని**

మంథని మరియు పరిసర ప్రాంత 20 మంది గ్రామస్తులకు లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు,లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ విజన్ కేర్ ఆక్టివిటీస్ డిస్ట్రిక్ట్ కమిటీ ఛైర్మన్ లయన్.పూదరి దత్తాగౌడ్ సహకారంతో 20 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు లయన్స్ రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ లో బుధవారం రోజున విజయవంతంగా నిర్వహించి వారిని వారి నివాస గృహాలకు తరలించారు.వీరికి ఉచిత రవాణా మరియు భోజన వసతులు కల్పించారు.ఉచిత కంటి శస్త్ర చికిత్సలకు సహకరిస్తున్న లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320%+% ఛార్టర్డ్ గవర్నర్ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ ఛైర్మన్ లయన్ చిదుర సురేష్ కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ బుద్దార్తి సతీష్ కుమార్,లయన్ అబ్దుల్ వాసే,శంషీర్ పాల్గొన్నారు.



## ప్రజా పాలన కార్యక్రమంలో అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తులు స్వీకరణ

**సూర్య ఎండపల్లి**

మండలం లోని మారేడుపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎంపీపీ, సర్పంచ్ మాట్లాడు తూఅధికారులు పూర్తి సమాచారం తీసుకొని దానికి తగిన విధంగా దరఖాస్తును పూరించాలని,దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ అధికారులు ప్రజలకు సహకరించాలనిఅన్నారు.ప్రభుత్వపథకాలుఅందరికీ ఖచ్చితంగా అందేలా చేస్తామనిఅన్నారు.ఎంపీపీ వాళ్ల అనసూర్య రామ్ రెడ్డి, సర్పంచ్ గంధం లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ వాళ్ల పున్నం రెడ్డి, బాలసాని మల్లేశం,ఎంపీడీవో గంగాల లలిత, స్పెషల్ ఆఫీసర్ రవిశంకర్, పల్లెర్ల దేవదాస్, అజ్మీర నందులాల్, కళ్లెం అర్చన రెడ్డి, ఉండడ పంచాయతీ కార్యదర్శి కోడిపుంజుల రమేష్, పవన్ కుమార్, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికిఆర్థిక సహాయం

**సూర్య మల్యాల**

మండల కేంద్రానికి చెందిన మల్యాల లక్ష్మి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బుధవారం మల్యాల కేంద్రానికి చెందిన సామాజిక సేవకులు గుడేటి రవితేజ సంతోష్ పరామర్శించి వారికి రూ.5 వేలు తో పాటు 25 కిలోల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో మల్యాల సతీష్ సైదులు గంగాధర్ గుడిసె అఖిల్ మల్యాల సుమన్ తాటిపాములశ్రీకాంత్ కొక్కుల బాపన్న రాజనర్స సంకుర్తి గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ గోమాతను హతమార్చడం అమానుషం..

## - బిజెపి కరీంనగర్ పార్లమెంటు కరీంనగర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

శంకరపట్నం మండలంలో గర్భిణీ గోమాతను హతమార్చడం అమానుషమని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. శంకరపట్నం మండలంలోని మొలంగూరులో గోవును హత్య చేసి ముక్కలుగా పడేసిన ప్రాంతాన్ని ప్రవీణ్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా గర్భిణీ గోవు ను అమానుషంగా హత్య చేయడానికి ఖండిస్తూ , తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడారు. గోమాతను పూజించే



సంస్కృతిలో హిందువులు ఉంటే, ఇతర వర్గానికి చెందిన కొందరు గోవులను అమానుషంగా హతమార్చడం దారుణమన్నారు. గో హత్యలపై కేంద్ర ప్రభుత్వం చట్టం చేసిన చట్టాలను కూడా లెక్కచేయకుండా దుండగులను గోమాతలను హతమారుస్తున్నారనన్నారు. గో హత్యలు చేసే దుండగులను కఠినంగా శిక్షించాలని, గర్భిణి గోవును హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని కరీంనగర్ బారతీయ జనత పార్టీ పార్లమెంట్ పక్షాన డిమాండ్ చేస్తున్నామనన్నారు.



## పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించిన 193వ రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాలలో భాగంగా వివిధ సేవారంగంలో సేవలందించిన మహిళలను సన్మానించడం జరిగింది . దానిలో భాగంగా పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య ని తెలంగాణ పంచాయతీ రాజ్ మంత్రి వర్యులు సీతక్క చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది. ఈ యొక్క సన్మానం మరింత బాధ్యతను పెంచుతూ సమాజం పట్ల సేవా భావాన్ని మరింత పెంచిందని మరియు నాకు సహకరించిన బీసీ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ కి, బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగే శ్రీనివాస్ గౌడ్, లైన్స్ క్లబ్ సెంటినరీకాలనీ టీం కి, మాకు ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా ఉండి ప్రోత్సహించిన సర్పంచ్ గంట పద్మా వెంకట రమణారెడ్డి కి డాక్టర్ శరణ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## యువత సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

### - ఎస్ఎఫ్ఐ సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లారపు ప్రశాంత్

**01 సూర్య వీర్నపల్లి**

నేటితరం యువత విద్యార్థులు సావిత్రిబాయి పూలే గారి పోరాటస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ అన్నారు.బుధవారం రోజున వీర్నపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే గారి 193వ జయంతి సందర్భంగా విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ మనుధర్మం రాజ్యమేలుతున్న రోజుల్లో నిమ్న బడుగు బలహీన వర్గాలకు ముఖ్యంగా అనగారిన వర్గాలకు చదువుకోవడానికి నిషేధించిన కాలంలోనే చదువు యొక్క ప్రాముఖ్యత, చదువు అనగారిన వర్గాలను ఎలా పైకి తీసుకువస్తుందని అవగాహనతోనే జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే కి చదువు నేర్పి పాఠశాల నెలకొల్పి భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలి గా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపెల్లి మనోజ్ కుమార్ , నాయకులు వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల పలు పాఠశాలల మహిళ ప్రధానోపాధ్యాయురాళ్లకు , ఉపాధ్యాయురాళ్లకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గ్రంథాలయం లో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వకుళ, కంచర్ల మండల పరిషత్ ప్రాథమి కొన్నత ప్రధానోపాధ్యాయురాలు సుజాత సుజాత, ఉపాధ్యాయు రాలు స్రవంతి, మాడల్ స్కూల్ ఉపాధ్యాయు రాలు స్వప్న, కేజిబివి వినోద లకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రశంస పత్రం ను అందజేసి శాలువా కప్పి జెడ్పీ చైర్ పర్సన్ న్యాల కొండ అరుణ, డి ఇ ఓ రమేశ్ కుమార్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మెన్ అకునూరి శంకరయ్య, ఎస్ టి యు యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మన్, ఎస్ ఓ శైలజా, పద్మజ ఉపాధ్యాయ రాలు ఉన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికీ జైలు శిక్ష

**సూర్య-గోదావరిఖని:**

మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికీ న్యాయస్థానం ఐదు రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు రామగుండం ట్రాఫిక్ సిఐ టి.ప్రవీణ్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే తమ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న సమయంలో ఎం.కుమారస్వామి, ఎస్.తిరుపతి మద్యం సేవించి వాహనాలు నడపడం జరిగిందని చెప్పారు. వీరిని బుధవారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా మెజిస్ట్రేట్ ఇద్దరికీ ఐదు రోజులపాటు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, న్యాయ పరిధిలో కట్టడమైన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని సీఐ హెచ్చరించారు.

## సైబర్ నేరాల నివారణకు అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సైబర్ జాగృత దివాస్ లో భాగంగా కరీంనగర్లోని సహస్ర జూనియర్ కళాశాల లో సైబర్ నేరాల నివారణకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రస్తుత సమాజంలో ఏ విధంగా సైబర్ మోసాలు,హ్యాకింగ్, ఓటిపి లు చెప్పడం ద్వారా డబ్బులు పోగొట్టుకుకొనుట, గుర్తుతెలియని వ్యక్తుల మెసేజ్ ల నుండి ఏ విధంగా సురక్షితంగా ఉండాలి.వీటి పైన విద్యార్థులు సైబర్ నేరాల భారిన పడకుండా ఉండేందుకు బుధవారంనాడు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైం ఇన్స్పెక్టర్ సునీల్, సిబ్బంది వసీం , వెంకటేష్, కరీంనగర్ టూ టౌన్ బ్లూ కొట్ సిబ్బంది, కళాశాల యాజమాన్యం, స్టూడెంట్స్ పాల్గొనడం జరిగింది.





## టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

### - జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ

**సూర్య సిరిసిల్ల టౌన్**

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా జడ్పీ చైర్పర్సన్ నేలకొండ అరుణ రాఘవరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ టిపియూఎస్ డైరీని వారి నివాస గృహంలో ఉపాధ్యాయ నేతలతో కలిసి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ టీచర్ల పదోన్నతులను బదిలీలను చేపట్టాలని అన్నారు. అదేవిధంగా సిపిఎస్ రద్దుచేసి పాత పింఛను అమలు చేయాలని,పిఆర్సి,డిఎ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.

## వీణవంక ఎస్ఐగా వంశీకృష్ణ బాధ్యతల స్వీకరణ

**సూర్య, వీణవంక**



వీణవంక ఎస్ఐ గా వంశీకృష్ణ బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ ఆసిఫ్ మహమ్మద్ విఆర్ కు ట్రాన్స్ ఫర్ అయ్యారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, బాధితులు నేరుగా పోలీస్ స్టేషన్ ను సంప్రదించవచ్చని సూచించారు. అనంతరం జమ్మికుంట రూరల్ సీఐ కోరే కిషోర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## కార్మిక కబడ్డీ పోటీలను విజయవంతం చేయండి

**సూర్య మంథని**

ఈనెల 18,నుండి21 తేదీలలో నిర్వహింప తలపెట్టిన కార్మిక కబడ్డీ పోటీలలో కార్మీకులు పాల్గొని విజయవంతం చేయాలని గౌతమి అసంఘటిత కార్మీక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి కోరారు.మంథని అంబెద్కర్ చౌరస్తా లో బుధవారం నాడిక్కడ కబడ్డీ పోటీల ఫ్లెక్సీ ని మంథని హమాలీ సంఘం కార్యదర్శి రంగు శంకర్ ఆవిష్కరించారు. పోటీలో పాల్గొన దలచిన క్రీడాకారులు 300 రూపాయలు ఎంట్రీ ఫీ చెల్లించి టిం పేరు నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకొనే వారు 15 వ.తేదీ సాయంత్రం 5.00 గంటల లోపుగా మంథని అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి క్రీడాకారులు మాత్రమే ప్రవేశ రుసుం అందజేయాలని మారుతి వెల్లడించారు. నియోవర్గ స్థాయిలో పనిచేసే హమాలీలు, ఆటో యూనియన్ డ్రైవర్లు, మిల్లుల వర్కర్స్,పెట్రోల్ పంపు ల పని చేసేవారు .ఇత్యాది రంగాలలో లేబర్ అక్ట్ కు లోబడిన కార్మీకులు కబడ్డీ క్రీడలలో విజయ వంతం జరిగేలా సహకరించాలని అన్నారు.ఈక్రమంలో కార్మీక కబడ్డీ ప్రేమికులకు, వ్యాపార,క్రీడా వర్గాలు చేయూత గా నిలవాలని కోరారు. కబడ్డి పోటీలు నిర్వహక కమేటీ ప్రతినిధులు షరీఫోద్దీన్ ,కైశెట్టి సురేష్ లతో పాటు సి ఐ టి యు నాయకులు బూడిద గణేష్ లు పాల్గొన్నారు.

## సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య ముత్తారం**

సావిత్రి భాయి పూలే జయంతిని పురస్కరించుకొని జడ్పీహెచ్ఎస్ అడవి శ్రీరాంపూర్ పాఠశాలలో ఉపాధ్యాయులు ఇరుగురాళ్ల ఓదెలు అధ్యక్షతన గణిత మేళా నిర్వహించడం జరిగింది. గణిత మేళా కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ దొడ్డ గీత రాణి బాలాజీ, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ చక్రపాణి, పాఠశాల పోషకులు అశోక్, ఉపాధ్యాయులు శ్రీధర్ రావు, మహిపాల్ రెడ్డి, రాజయ్య, రజిత, రామ్ రెడ్డి, రాజకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత భాయి పూలే 194వ జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయినటువంటి సావిత్రి భాయి పూలే 194వ జన్మదినం వేడుకలను బుధవారం కల్వచర్ల గ్రామం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, హిల్ - ఫోర్ట్ హై స్కూల్ మరియు సాయి ప్రగతి విద్యానికేతన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా ఉపాధ్యాయినిలందరికీ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల. శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.